RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బుర్ర వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :232 సోమవారం , డిసెంబర్ 15, 2025, పేజీలు -20 వెల :5/-



## ఇవాళ ఓట్, రేపు రేషన్ తీసేస్తారు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** బీజేపీ, ఈసీ వోట్ చోరీపై రాహుల్ గాంధీ అన్ని ఆధారాలు బయటపెట్టారని, ఇప్పుడు వోట్ చోరీ చేస్తున్నారు, తర్వాత భూమి, రేషన్ కార్డు కూడా తీసేస్తారని అన్నారు సీఎం రేవంత్. దళిత, ఆదివాసీ హక్కులను బీజేపీ దోచుకుంటోందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని అన్నారు సీఎం రేవంత్. ఓట్ల చోరీ కాంగ్రెస్ సమస్య కాదని.. దేశ ప్రజల సమస్య అని సీఎం అన్నారు. ఓట్ చోరీపై పోరాటంలో అంతా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలని అన్నారు సీఎం రేవంత్. SIR పేరుతో అన్యాయంగా ఓట్లు తొలగించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు సీఎం రేవంత్. గత ఎన్నికల్లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్లాన్ చేసిందని అన్నారు సీఎం రేవంత్. ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ఓట్ చోరీ-గద్ది ఛోడ్ పేరుతో మహాధర్నా నిర్వహించింది కాంగ్రెస్. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ సభలో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఎంపీలు హాజరయ్యారు.

## మెస్సితో మ్యాచ్ జీవితకాల జ్ఞాపకం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సిల మధ్య ఉప్పల్ స్టేడియంలో శనివారం ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌తో క్రీడాభిమానులంతా ఖుషీ అయిపోయారు. ఈ క్రమంలో ట్విట్టర్ వేదికగా మెస్సికి ధన్యవాదాలు తెలిపారు సీఎం రేవంత్‌రెడ్డి.

**ప్రపంచానికి చాటి చెప్పాం..**

'మా ఆహ్వానాన్ని మన్నించి, మా హైదరాబాద్ నగరాన్ని ముఖ్యంగా యువతను ఉత్సాహపరిచినందుకు లియోనెల్ మెస్సి, ఫుట్‌బాల్ దిగ్గజాలు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు. మాతో చేరి శనివారం సాయంత్రం జీవితకాల జ్ఞాపకంగా మార్చినందుకు మా నాయకుడు రాహుల్ గాంధీకి మేము -మిగతా2లో

### ఓట్ చోరీకి వ్యతిరేకంగా
## కాంగ్రెస్ భారీ ర్యాలీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఓటు చోరీ పై కాంగ్రెస్ తన పోరాటాన్ని ఉధృతం చేస్తోంది. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సర్ పేరుతో లక్షల సంఖ్యల్లో ఓటర్లను తొలగిస్తున్నారని, ప్రజాస్వామ్య హక్కును కాలరాస్తున్నారని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఓట్ల సవరణ పేరుతో బీజేపీకి కేంద్ర ఎన్నికల సంఘం మద్దతుగా వ్యవహరిస్తోందని ఆరోపించిన విషయం తెలిసిందే. తాజాగా మరో మారు ఓట్ చోరికి వ్యతిరేకంగాఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. -మిగతా2లో



### ముగిసిన
## రెండో విడత పోలింగ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఈనెల 11న మొదటి విడత పంచాయతీ పోలింగ్ ముగిసిన విషయం తెలిసిందే. తాజాగా తెలంగాణలో రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఆదివారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సరిగ్గా మధ్యాహ్నం ఒంటి గంటకు ముగిసింది.పోలింగ్ సమయం ముగిసినా చాలా చోట్ల ఓటర్లు క్యూ లైన్లలో బారులు -మిగతా2లో

### కేసీఆర్ అధ్యక్షతన
## బీఆర్ఎస్ఎల్పీ భేటీ..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రైతుల నీటి హక్కులపై ఉద్యమానికి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సమాయత్తమవుతోంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం కానుంది. డిసెంబర్ 19వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం జరగనుంది. కృష్ణా, గోదావరి జలాలతోపాటు సాగునీటి ప్రాజెక్టులపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. అంతేకాకుండా..-మిగతా2లో



## బీజేపీ దేశాన్ని నాశనం చేస్తోంది

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మనువాదం,,మనుస్మృతి దేశాన్ని నాశనం చేస్తున్నాయి, ఆ భావజలం దారిలో పీఎం మోడీ, బీజేపీతో పాటు దాని అనుబంధ సంఘాలు నడుస్తుయని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు. దేశంతో పాటు రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని, కాంగ్రెస్ తోనే దేశ రక్షణ సాధ్యమని ఆయన చెప్పారు.-2లో



## ఓట్ చోరీపై బీజేపీకి ప్రియాంకా గాంధీ సవాల్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఓట్ చోరీకి వ్యతిరేకంగా దేశరాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ భారీ ర్యాలీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ర్యాలీకి పెద్దయెత్తున పార్టీశ్రేణులు తరలివచ్చారు. రామ్‌లీలా మైదానమంతా జనాలతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంపీ ప్రియాంకా గాంధీ బీజేపీకి సవాల్ విసిరారు. బీజేపీకి దమ్ముంటే బ్యాలెట్ ఓటింగ్ పద్ధతితో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని సవాల్ విసిరారు.ఈవీఎంల ద్వారా ఓటు చోరీకి పాల్పడుతూ -2లో

### తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో
## కాంగ్రెస్ ప్రభంజనం



- పల్లెల్లో ప్రజా తీర్పు స్పష్టం
- గ్రామగ్రామానా హస్తం జెండా
- విజయాల వరదతో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాలు సాధిస్తూ రాజకీయంగా ప్రభంజనం సృష్టిస్తోంది. పల్లెల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్ వైపే ఉందని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టంగా చెబుతున్నాయి. గ్రామగ్రామానా కాంగ్రెస్ -మిగతా2లో

## పుస్తక మహోత్సవ ప్రాంగణానికి అందెశ్రీ పేరు

**-19 నుంచి 29 వరకు హైదరాబాద్ బుక్ ఫెయిర్**




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఎన్టీఆర్ స్టేడియం వేదికగా హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనను ఈ నెల 19న సాయంత్రం 5 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదగా ప్రారంభమవుతుందని బుక్ ఫెయిర్ సొసైటీ అధ్యక్షుడు కవి యాకూబ్ తెలిపారు. 300కుపైగా స్టాళ్లతో డిసెంబరు 29 దాకా రోజూ మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుందని చెప్పారు.-మిగతా2లో

## దట్టమైన పొగమంచు..పలు వాహనాలు ఢీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పొగమంచు కారణంగా శనివారం ఉత్తరప్రదేశ్‌లో పలు కార్లు ఢీకొన్నాయి. అదే మాదిరిగా ఇవాళ హర్యానాలో రోడ్డు ప్రమాదం జరిగింది.రోహ్తక్‌లోని మెహమ్ ప్రాంతంలో ఒక హైవే కూడలి వద్ద దట్టమైన పొగమంచు కమ్మేసింది. సుమారు 35 నుంచి మిగతా2లో

## బీచ్‌లో కాల్పులు...
### 10మంది మృతి




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ప్రముఖ పర్యాటక ప్రదేశమైన బాండి బీచ్‌లో ఆదివారం సాయంత్రం 6.30 (స్థానిక కాలమానం ప్రకారం) గంటలకు కాల్పులు చోటు చేసుకొన్నాయి. ఈ ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. పర్యాటకులు ని బాండి బీచ్‌లో ఉత్సాహంగా గడుపుతున్న సమయంలో బీచ్‌లోకి ప్రవేశించిన ఇద్దరు గన్‌మెన్లు ఒక్కసారిగా ఫైరింగ్ మొదలుపెట్టారు. -మిగతా2లో

## గెలుపు కోసం సర్పంచ్ అభ్యర్థి హైడ్రామా




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మెదక్ జిల్లా చేగుంట మండలం గొల్లపల్లి సర్పంచ్ ఎన్నికల్లో హైడ్రామా నెలకొంది. గ్రామ సర్పంచ్ అభ్యర్థి సబిత భర్త శనివారం రాత్రి నుంచి అదృశ్యమయ్యారు.డబ్బు, మద్యం పంపిణీ చేసినా ఓడిపోతామనే భయంతోనే శనివారం రాత్రి నుంచి సర్పంచ్ అభ్యర్థి భర్త జనార్దన్ రెడ్డి కనిపించకుండా పోయారనే ప్రచారం జరుగుతోంది. ఇందులో ఏదో మతలబు ఉందని మిగిలిన అభ్యర్థులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. -మిగతా2లో

## ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ భారీ ర్యాలీ

**-మొదటిపేజీ తరువాయి:** తాజాగా మరో మారు ఓట్ చోరికి వ్యతిరేకంగా ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశ ప్రజలంతా సంఘటితం కావాలని పిలుపునిస్తూ ఈ ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీ మధ్యాహ్నం ఒంటి గంటకు ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో ప్రారంభం కానుంది. ర్యాలీకి ముందు ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం జరగనుంది. అనంతరం అక్కడి నుంచి నేతలంతా నేరుగా రామ్‌లీలా మైదాన్‌కు చేరుకోనున్నారు.

## బీజేపీ దేశాన్ని నాశనం చేస్తోంది

**-మొదటిపేజీ తరువాయి:** ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ఓట్ చోరీ-గద్దీ ఛోడ్ పేరుతో మహాధర్నా నిర్వహించింది కాంగ్రెస్. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ సభలో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్ లీలా మైదాన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ' దేశాన్ని, ఓటును,రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనుకుంటే..మన భావజాలం, ఆలోచనలను ముందుకు తీసుకురావడానికి రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, నేడు ప్రియాంక గాంధీలతో కలిసి ప్రజలు పోరాటంలో భాగస్వామ్యం కావాలని ఖర్గే పిలుపునిచ్చారు.ు

## దట్టమైన పొగమంచు..పలు వాహనాలు ఢీ

**-మొదటిపేజీ తరువాయి:** పొగమంచు కారణంగా శనివారం ఉత్తరప్రదేశ్‌లో పలు కార్లు ఢీకొన్నాయి. అదే మాదిరిగా ఇవాళ హర్యానాలో రోడ్డు ప్రమాదం జరిగింది. రోహ్తక్‌లోని మెహమ్ ప్రాంతంలో ఒక హైవే కూడలి వద్ద దట్టమైన పొగమంచు కమ్మేసింది. సుమారు 35 నుంచి 40 వాహనాలు గొలుసుకట్టుగా ఢీకొన్నాయి. మొదట ఒక ట్రక్కు, కారు ఢీకొనగా, వెనుక వస్తున్న వాహనాలు ఒకదాని తర్వాత ఒకటి ఢీకొంటూ వెళ్లాయి. ఈ ఘటనలో అనేక వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు. ఒక ట్రక్కు పూర్తిగా దెబ్బతినగా, అందులో చిక్కుకున్న వారిని స్థానికులు రక్షించే ప్రయత్నం చేశారు.

## బీచ్‌లో కాల్పులు...

**-మొదటిపేజీ తరువాయి:** పర్యాటకులు బాండి బీచ్‌లో ఉత్సాహంగా గడుపుతున్న సమయంలో బీచ్‌లోకి ప్రవేశించిన ఇద్దరు గన్‌మెన్లు ఒక్కసారిగా ఫైరింగ్ మొదలుపెట్టారు. దీంతో వందల మంది పర్యాటకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం నల్ల ముసుగులు వేసుకొని ఇద్దరు వ్యక్తులు షాట్‌గన్స్‌తో సర్ఫ్ క్లబ్ పక్కనే ఉన్న పాదచారుల వంతెనపైకి చేరుకొని కాల్పులు జరిపారు. అక్కడ జరుగుతున్న ఒక ఈవెంట్‌ను లక్ష్యంగా చేసుకొని దాడి చేసినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో ప్రాథమిక సమాచారం మేరకు 10 మంది మృతి చెందినట్టు ఆస్ట్రేలియా పత్రికలు పేర్కొన్నాయి. వెంటనే రంగంలోకి దిగిన భద్రతా దళాలు ఓ దుండగుడిని కాల్చి చంపాయి. మరొకడిని అదుపులోకి తీసుకొన్నాయి. ఈ దాడిలో క్షతగాత్రులను కాపాడేందుకు హెలికాప్టర్లు, 30 అంబులెన్స్‌లు ఘటనా స్థలానికి చేరుకొన్నాయి.

## గెలుపు కోసం సర్పంచ్ అభ్యర్థి హైడ్రామా

**-మొదటిపేజీ తరువాయి:** ఇందులో ఏదో మతలబు ఉందని మిగిలిన అభ్యర్థులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. డ్రోన్లు, జాగిలాలతో గాలించి జనార్ధన్ రెడ్డిని పట్టుకున్నారు పోలీసులు. ఈ నేపథ్యంలోనే గ్రామంలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్. పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కోసం భార్యాభర్తలు డ్రామా ఆడారనే ఆరోపణలు వస్తున్నాయి. తన భర్తను ప్రత్యర్థులు కిడ్నాప్ చేసి హత్య చేశారని గ్రామంలో సబిత ప్రచారం చేసిందని గ్రామస్తులు చెబుతున్నారు. సానుభూతి ఓట్ల కోసం ఆమె ఇలా చేశారనే ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ ఘటనపై పోలీసులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మిగిలిన అభ్యర్థులు కోరారు.

## సీఎం జల్సాలకు సింగరేణి కార్మికుల సొమ్ము

**-బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆరోపణ**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సింగరేణి కార్మికుల సొమ్మును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జల్సాలకు ఉపయోగిస్తున్నారని బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మెస్సీతో ఫుట్‌బాల్ ఆడేందుకు సీఎం ఏకంగా గ్రౌండ్‌నే నిర్మించారని తెలిపారు. రేవంత్‌రెడ్డి పది నిమిషాల జల్సా కోసం రూ. వంద కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ఆ ధనం సింగరేణి కార్మికుల చెమట చుక్కల నుంచి వచ్చిందని తెలిపారు. సింగరేణి కార్మికుల సొమ్మును వారి సంక్షేమం కోసం ఉపయోగించాలని ఆయన డిమాండ్ చేశారు.

# మెస్సీతో మ్యాచ్ జీవితకాల జ్ఞాపకం

**-మొదటిపేజీ తరువాయి:** 'మా ఆహ్వానాన్ని మన్నించి, మా హైదరాబాద్ నగరాన్ని ముఖ్యంగా యువతను ఉత్సాహపరిచినందుకు లియోనెల్ మెస్సి, ఫుట్‌బాల్ దిగ్గజాలు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు. మాతో చేరి శనివారం సాయంత్రం జీవితకాల జ్ఞాపకంగా మార్చినందుకు మా నాయకుడు రాహుల్ గాంధీకి మేము హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. తెలంగాణ అంటే క్రీడలు, శ్రేష్ఠత, ఆతిథ్యం అని ప్రపంచానికి చాటి చెప్పాం. నగరం అంతటా విధుల్లో ఉన్న అన్ని శాఖల అధికారులు, భద్రతా సిబ్బంది, నిర్వాహకులు, సిబ్బందికి కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నాం. మా ప్రభుత్వం తరపున, మా అతిథులకు, క్రీడా ప్రేమికులు, అభిమానులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన.. మరోవైపు, సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఢిల్లీలో సీఎం పర్యటన బిజీ బిజీగా ఉంది. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి శనివారం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి వెళ్లారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా ఆదివారం ఢిల్లీలో జరిగే మహార్యాలీ కార్యక్రమంలో పాల్గొననున్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

# ముగిసిన రెండో విడత పోలింగ్

**-మొదటిపేజీ తరువాయి:** ఈనెల 11న మొదటి విడత పంచాయతీ పోలింగ్ ముగిసిన విషయం తెలిసిందే. తాజాగా తెలంగాణలో రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఆదివారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సరిగ్గా మధ్యాహ్నం ఒంటి గంటకు ముగిసింది. పోలింగ్ సమయం ముగిసినా చాలా చోట్ల ఓటర్లు క్యూ లైన్లలో బారులు తీరారు. దీంతో పోలింగ్ కేంద్రాల గేట్లు మూసి మధ్యాహ్నం 1 గంటల లోపు క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు ఎన్నికల సంఘం అధికారులు. భోజన విరామం తర్వాత మధ్యాహ్నం 2 గంటల తర్వాత కౌంటింగ్?చేపట్టి విజేతలను ప్రకటించనున్నారు. ఆ వెంటనే గెలుపొందిన సర్పంచ్, వార్డు మెంబర్లు ప్రత్యేకంగా సమావేశమై ఉప సర్పంచ్‌లను ఎన్నుకోనున్నారు. సెకండ్ ఫేజ్ లో భాగంగా 193 మండలాల్లోని 3 వేల 911 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. అదే విధంగా ఈనెల 17న మూడో విడతతో పంచాయతీ పోలింగ్ ముగియనుంది.

# కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ భేటీ

**-మొదటిపేజీ తరువాయి:** డిసెంబర్ 19వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం జరగనుంది. కృష్ణా, గోదావరి జలాలతోపాటు సాగునీటి ప్రాజెక్టులపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. అంతేకాకుండా.. తదుపరి నిర్మించబోయే తెలంగాణ ప్రజా ఉద్యమాలకు సంబంధించి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో లోతుగా చర్చించనుంది. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 91 టీఎంసీలు కేటాయిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కేవలం 45 టీఎంసీలు ఇస్తే చాలని కేంద్రం ముందు దేబరించడం బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయపడుతుంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 45 టీఎంసీలకు అంగీకరిస్తూ కేంద్రం వద్ద మోకరడం రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెట్టడమేనని బీఆర్ఎస్ భావిస్తోంది. రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరన్నట్లుగా ఉందని బీఆర్ఎస్ చెబుతోంది. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా పాలమూరు – రంగారెడ్డి నల్లగొండ ప్రజల రైతాంగ ప్రయోజనాలు దెబ్బతింటున్న నేపథ్యంలో, తెలంగాణ నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉండి కూడా ఒక్కరూ మాట్లాడడం లేదని వ్యాఖ్యానిస్తోంది. ఇంకా చెప్పాలంటే... బీజేపీ.. తెలంగాణ ప్రయోజనాలను గండి కొడుతున్నట్లుగా ఉందని స్పష్టమవుతున్నదని బీఆర్ఎస్ చెబుతుంది. తెలంగాణ రాష్ట్రానికి సాగునీటి విషయంలో కాదు.. కావేరి తదితర నదుల అనుసంధానం పేరుతో ఆంధ్ర రాష్ట్ర జల దోపిడికి సహకరిస్తున్న బీజేపీ విధానాన్ని ఎదుర్కోవాలంటే.. తెలంగాణ సమాజం మరో సారి ప్రత్యక్ష పోరాటాలే శరణ్యమని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావిస్తున్నారు. 2023 ఏడాది జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడో రాసి అధికారంలోకి వచ్చి ఉంటే.. ఈ పాటికి పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి నీళ్లు అందడం ద్వారా మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల ప్రజల ప్రయోజనాలు కాపాడబడేవని బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. కానీ ప్రస్తుతం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం .. ఈ మూడు జిల్లాల ప్రయోజనాల పట్ల పూర్తి నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం వల్ల పూచిక పొల్లంత పని కూడా చేయలేక పోవడం వల్ల ఆ ప్రాంతం ప్రజలు, రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ అగ్రనాయకత్వం ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఈ ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు గడిచినా కూడా, తెలంగాణ రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తుండడంపై ఇంకా తెలంగాణ సమాజం మౌనం వహించ జాలకూడదని ఆ పార్టీ అభిప్రాయపడుతుంది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు, కృష్ణా జలాలలో కేవలం 45 టీఎంసీలు ఒప్పుకోవడం అనేది ఘోరమని అభివర్ణించింది. కాబట్టి సాగునీరు తెలంగాణ రైతాంగ ప్రయోజనాలను కాపాడే విషయంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నటికీ రాజీ పడబోదని ఆ పార్టీ స్పష్టం చేసింది. కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఈ కీలక అంశాలపై కూలంకుషంగా చర్చ జరగనుంది. అలాగే అందుకు అనుగుణంగా చేపట్ట బోయే ప్రజా ఉద్యమాల నిర్మాణం, అనుసరించాల్సిన కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణం, జలాల కేటాయింపు, గోదావరి కృష్ణా జలాల విషయంతోపాటు ఆంధ్ర జల దోపిడిపై పోరాడేందుకు.. ఒక ఉద్యమ స్వరూపానికి ఈ సమావేశంలో శ్రీకారం చుట్టడం జరుగుతుంది. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. మరోవైపు ఏపీ ప్రభుత్వం పోలవరం–బనకచర్ల ప్రాజెక్ట్ చేపట్టేందుకు ప్రయత్నించగా.. ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తెలంగాణ ప్రభుత్వం తీసుకు వెళ్లింది. దీంతో ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం పక్కన పెట్టింది. తాజాగా పోలవరం – నల్లమల సాగర్ ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం తెర మీదకు తీసుకు వచ్చింది. దీనిపై సైతం కేంద్రానికి ఫిర్యాదు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీసుకెళ్లారు. పోలవరం – బనకచర్ల ప్రాజెక్ట్ పేరు మార్చి నల్లమల సాగర్ ప్రాజెక్ట్‌గా ఏపీ ప్రభుత్వం తన వంతు ప్రయత్నాలు చేపట్టిందంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖకు రాసిన లేఖ సైతం వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతుల నీటి హక్కులపై పోరు చేయాలని బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. అదీకాక రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం జరిగినా.. ఇంకా తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలు నేటికి అలాగే ఉన్నాయి. వాటిని పరిష్కరించుకోవడం లేదు. వీటిని పక్కన పెట్టి ఏపీ ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న ప్రాజెక్టులపై కేంద్రానికి ఫిర్యాదు చేయాల్సి వస్తోంది. అదీకాక.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సైతం రైతుల నీటి హక్కులపై ఉదాసీనంగా వ్యవహరిస్తోందంటూ గత కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకులు ఆరోపణలు సంధిస్తున్న సంగతి తెలిసిందే.

# ఓట్ చోరీపై బీజేపీకి ప్రియాంకా గాంధీ సవాల్

**-మొదటిపేజీ తరువాయి:** బీజేపీకి దమ్ముంటే బ్యాలెట్ ఓటింగ్ పద్ధతితో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని సవాల్ విసిరారు. ఈవీఎంల ద్వారా ఓటు చోరీకి పాల్పడుతూ బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకుంటుందని ఆరోపించారు. బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే బీజేపీ ఓడిపోతుందని ఆ పార్టీ పెద్దలకు తెలుసునని ఎద్దేవా చేశారు. బీహార్‌లో ఓట్ చోరీకి పాల్పడి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, కషాయ పార్టీ విజయ రహస్యం ఓట్ చోరీ అని, ఆ విషయం దేశం మొత్తం తెలుసునని చెప్పారు. బీజేపీ, మోడీ, అమిత్ షాలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయారని, పార్లమెంట్ సమావేశాల్లో ఆ విషయం తమకు స్పష్టంగా అర్థమైందని తెలియజేశారు. ఈసీ చేపట్టిన సర్, ఎన్నికల విధానాలు, ఓట్ చోరీ గురించి ఉభయ సభలలో చర్చించాలని కాంగ్రెస్ కోరితే.. అనవసర విషయాలపై మోడీ ప్రభుత్వం చర్చలు కొనసాగిస్తుందని మండిపడ్డారు. బీజేపీ పాలనలో న్యాయవ్యవస్థకు ముప్పు వాటిల్లిందని, మీడియా వ్యవస్థ ధనవంతుల చేతిలోకి వెళ్లిపోయిందని ప్రియాంకా గాంధీ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రతిపక్షాల ఎంపీలపై, పార్టీ నేతలపై ఈడీ, సీబీఐ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలను తమపై ఉసిగొల్పుతుందని ఆమె విమర్శించారు.

## తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాలు సాధిస్తూ రాజకీయంగా ప్రభంజనం సృష్టిస్తోంది. పల్లెల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్ వైపే ఉందని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టంగా చెబుతున్నాయి. గ్రామగ్రామానా కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తూ హస్తం జెండాను ఎగురవేస్తున్నారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పల్లె ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావడంతో ప్రజలు తమ ఓటుతో కాంగ్రెస్‌కు గట్టి మద్దతు తెలుపుతున్నారు. ఉచిత కరెంట్, రైతు భరోసా మహిళలకు భరోసా, పేదలకు న్యాయం వంటి కార్యక్రమాలు ప్రజల మనసు గెలుచుకున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీగా కాంగ్రెస్ సాధిస్తున్న విజయాలు, రాబోయే ఎన్నికలకు కూడా బలమైన సంకేతంగా మారాయి. ప్రతి గ్రామంలోనూ కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేస్తూ ప్రజలతో మమేకమై అభివృద్ధి అజెండాను ముందుకు తీసుకెళ్లడం విజయాలకు కారణమవుతోంది. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పాలనపై ప్రజలకు నమ్మకం మరింత బలపడిందని ఈ ఎన్నికలు నిరూపించాయి. తెలంగాణ పల్లెల్లో కాంగ్రెస్‌కు వచ్చిన ఈ ఘన విజయం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## పుస్తక మహోత్సవ ప్రాంగణానికి అందెశ్రీ పేరు

**-మొదటిపేజీ తరువాయి:** 38వ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన ప్రాంగణానికి లోకకవి అందెశ్రీ పేరు పెట్టామని ప్రకటించారు. సొసైటీ శనివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో యాకూబ్ మాట్లాడారు. ప్రధాన వేదికకు అనిశెట్టి రజిత పేరు, పుస్తకావిష్కరణ వేదికకు కొంపెల్లి వెంకట్రెడ్, రచయితల స్టాళ్లకు సాహిత్య విమర్శకుడు ఆచార్య ఎస్వీ రామారావు, మీడియా స్టాళ్లకు జర్నలిస్టు స్వేచ్ఛా వొటార్కర్ పేర్లు పెడుతున్నట్లు వివరించారు. ఈ ఏడాది నుంచి పరిమిత సంఖ్యలోనే రిమైండర్(సెకండ్ హ్యాండ్) పుస్తకాల స్టాళ్లకు అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. కాగా, రచయితల స్టాల్ ధర రూ.2 వేల నుంచి రూ.5 వేలకు పెంచడంపై సామాజిక మాధ్యమాల్లో విమర్శలు వస్తున్నాయి. ప్రవేశ రుసుంను రూ.10 నుంచి 20కు పెంచాలని మొదట నిర్ణయించగా.. తీవ్ర అభ్యంతరాలతో వెనక్కి తగ్గినట్లు సమాచారం.

# కవ్వాల్ నూతన సర్పంచ్‌గా లాకావత్ సక్రు నాయక్: అభివృద్ధికి బాటలు వేస్తాం

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 14:

కవ్వాల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో అనూహ్య విజయాన్ని నమోదు చేసి, లాకావత్ సక్రు నాయక్ నూతన సర్పంచ్‌గా గెలుపొందారు. ఈ గెలుపు కవ్వాల్ గ్రామ రాజకీయాల్లో కొత్త శకానికి నాంది పలికింది. ఆయన విజయం పట్ల గ్రామ ప్రజలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఓటర్లకు కృతజ్ఞతలు: 'అభివృద్ధిని చూపిస్తా!' విజయం అనంతరం సర్పంచ్ సక్రు నాయక్ మాట్లాడుతూ, ఈ విజయాన్ని గ్రామాభివృద్ధికి తమపై ఉంచిన నమ్మకంగా భావిస్తున్నట్లు తెలిపారు. "నాకు ఓటు వేసి, నాపై నమ్మకం ఉంచిన కవ్వాల్ గ్రామ ఓటర్లకు, ప్రజలకు పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గత పాలనతో పోలిస్తే, గ్రామంలో మౌలిక వసతులు కల్పన, పారిశుద్ధ్యం



మెరుగుదల, తాగునీటి సమస్య పరిష్కారం వంటి అంశాలపై నా దృష్టి ఉంటుంది. మీరు నన్ను నమ్మి ఓటు వేసినందుకు, నేను చేసే పనిని, నా అభివృద్ధికి మా గ్రామ అభివృద్ధిలో చూడండి" అని ఆయన స్పష్టం చేశారు. కేవలం హామీలకే పరిమితం కాకుండా, ప్రణాళికాబద్ధంగా పని చేసి కవ్వాల్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. యూత్, పెద్దల ఘన సన్మానం: నూతన సర్పంచ్ ఎన్నికైన సందర్భంగా, ఆదివారం రోజున గ్రామంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి సర్పంచ్ లాకావత్ సక్రు నాయక్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సక్రు నాయక్ విజయం గ్రామానికి ఎంతో మేలు చేస్తుందని, యువత ఆయన నాయకత్వంలో గ్రామాభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. నూతన సర్పంచ్ సమక్షంలో యువత మరియు నాయకులు కలిసి పనిచేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం, సర్పంచ్ సక్రు నాయక్ గ్రామంలోని ప్రధాన దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కవ్వాల్‌లో 'ఛత్రపతి' స్ఫూర్తి: చారిత్రక ఏకగ్రీవ ఎన్నికతో కొత్త అధ్యాయం ప్రారంభం

**- సామాజిక స్పృహ మరియు ఐక్యతకు నిదర్శనం యువత భవిష్యత్తు కార్యచరణకు పటిష్టమైన బాట**

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 14:

గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక మార్పుకు, సేవా కార్యక్రమాలకు కేంద్రబిందువుగా నిలుస్తున్న కవ్వాల్ ఛత్రపతి శివాజీ యూత్ కార్యవర్గం తాజాగా తన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా మరోసారి ఐక్యతకు అద్దం పట్టింది. ఎలాంటి విభేదాలకు తావు లేకుండా, యూత్ సభ్యులందరూ కలిసి ఏకతాటి పై నిలబడి, యువ నాయకత్వాన్ని బలపరిచారు. ఈ ఏకగ్రీవ ఎన్నిక యువశక్తిలోని పరిణతిని, ఉమ్మడి లక్ష్యం పట్ల వారి నిబద్ధతను చాటి చెబుతోంది. కొత్త నాయకత్వం, కొత్త లక్ష్యాలు గ్రామ యువత భవిష్యత్తు ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా యూత్ సభ్యులు క్రింది కీలక పదవులను ఏకగ్రీవంగా భర్తీ చేశారు: ప్రెసిడెంట్ వంగసాయి కుమార్ సంస్థాగత బలం, మార్గ దర్శకత్వం, కార్యాచరణ అమలు వైస్ ప్రెసిడెంట్ రంగు సాయికిరణ్ ప్రెసిడెంట్‌కు సహకారం, అంతర్గత సమన్వయం సలహాదారుడు జానే మహేష్



వ్యూహాత్మక నిర్ణయాలు, అనుభవపూర్వక సూచనలు జనరల్ సెక్రటరీ ఉల్లి పవన్ కార్యకలాపాల నిర్వహణ, కమ్యూనికేషన్, రికార్డుల నిర్వహణ క్యాషియర్ ఎగ్గే ప్రవీణ్ ఆర్థిక వ్యవహారాల నిర్వహణ, పారదర్శకత ఈ సందర్భంగా నూతన ప్రెసిడెంట్ వంగసాయి కుమార్ మాట్లాడుతూ, "యూత్ సభ్యులందరూ నా పై ఉంచిన విశ్వాసానికి ధన్యవాదాలు. మన ఛత్రపతి శివాజీ యూత్ కార్యవర్గం కేవలం పేరుకే పరిమితం కాకుండా, కవ్వాల్ గ్రామాభివృద్ధిలో, ముఖ్యంగా యువత నైపుణ్యాల పెంపుదలలో చురుకైన పాత్ర పోషిస్తుంది. సలహాదారుడు జానే మహేష్ గారి అనుభవం, ఇతర సభ్యుల సహకారంతో లక్ష్యాలను చేరుకుంటాం" అని ప్రకటించారు. ఏకగ్రీవ ఎన్నిక వెనుక ఉన్న సందేశం సాధారణంగా యూత్ సంఘాలలో ఎన్నికల సమయంలో వర్గపోరు సహజంగా ఉండే అవకాశం ఉంటుంది. కానీ, కవ్వాల్ ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు ఎలాంటి భేదాభిప్రాయాలకు తావు ఇవ్వకుండా, వ్యక్తుల కంటే సంస్థాగత ప్రయోజనమే ముఖ్యమని చాటిచెబుతూ ఈ నిర్ణయం తీసుకున్నారు. సలహాదారుడు జానే మహేష్ మాట్లాడుతూ, "యూత్ యొక్క ఈ ఏకగ్రీవ నిర్ణయం భవిష్యత్తు తరానికి ఒక ఆదర్శం. యువతలోని ఈ ఐక్యతే మన యూత్ కార్యవర్గం బలం" అని అన్నారు. జనరల్ సెక్రటరీ ఉల్లి పవన్ మరియు వైస్ ప్రెసిడెంట్ రంగు సాయికిరణ్ మాట్లాడుతూ, గ్రామంలో క్రీడా స్ఫూర్తిని పెంచడం, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మరియు సామాజిక బాధ్యతను పెంచే పనుల పై దృష్టి పెడతామని తెలిపారు. ఈ నూతన కార్యవర్గం నేతృత్వంలో కవ్వాల్ ఛత్రపతి శివాజీ యూత్ భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి, యువతలో స్ఫూర్తిని నింపడానికి ఎంతగానో దోహదపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# విఆర్ కె పురంలో ఇంటింటి ప్రచారం

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 14

పెద్ద ఎత్తున డోర్ టు డోర్ ప్రచారం చేస్తున్న నాయకులు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి డి రమ్య ఎన్నికల గుర్తు కత్తెర పై ఓటు ముద్ర వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న బిఆర్ఎస్ నాయకులు. గత 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి ఐదు సంవత్సరాలు బి.ఆర్.ఎస్ సర్పంచ్ గా వి ఆర్ కె పురం గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించి నిధులు ఏ గ్రాండ్ అయినప్పటికీ 80% సిసి రోడ్లు 20% కంకర రోడ్లు వేసుకొని అభివృద్ధి చేసిన ఘనత ఒక బిఆర్ఎస్ ప్రభుత్వంలో సాధ్యమైందని ఇప్పుడు ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉందని కాంగ్రెస్ కలబొల్లి



మాటలు చెప్పి ఆరుగారంటీలు 60 అబద్ధాలు అనే నినాదంతో ముందుకు వచ్చి ముఖ్యమంత్రి అయిన తర్వాత వీఆర్కే పురం గ్రామపంచాయతీలో మట్టి పోయాక పోగా వీధిలైట్లు కూడా గతి లేని పరిస్థితిలో గ్రామపంచాయతీ ఉంది కాబట్టి ప్రజలే ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారు ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు వాటర్ ట్యాంకులు కట్టించి ప్రతి వీధిలో నల్లాలు పెట్టించి పంచాయతీ పరిధిలో పార్కు నిర్మాణం చేపట్టి పంచాయతీ పరిధిలో స్మశాన వాటిక నిర్మాణం చేపట్టి మంచినీటి సౌకర్యం కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే ఉందని దాన్ని దృష్టిలో పెట్టుకొని మళ్ళీ మీ ముందుకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా డిరమ్య సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి మీ ముందుకు వస్తున్నాం మీ ఓటు మాకు వేసి గెలిపించండి గ్రామపంచాయతీ అభివృద్ధి బాధ్యత మేము చూసుకుంటాం అనే నినాదంతో ప్రచారంలో ముందుకు పోతున్న బిఆర్ఎస్ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# మొగుళ్ళ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా విజయం సాధించిన చాట్ల విజయ-రవీందర్

**- సర్పంచ్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు..**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) డిసెంబర్, 14

భూపాలపల్లి ఎమ్మెల్యే సహకారంతో..మొగుళ్ళపల్లి గ్రామ అభివృద్ధికి నిరాంతరం కృషి చేస్తానని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులు తనకు మెండుగా ఉన్నాయని, మొగుళ్ళపల్లి మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, అధిక నిధులను ఇవ్వాలని మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు ఎమ్మెల్యే గండ్రకు విన్నవించు కున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మరియు వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి



ఎమ్మెల్యేను భూపాలపల్లి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సర్పంచ్ దంపతులు చాట్ల విజయ-రవీందర్ లకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మండల కేంద్రంలో ఉన్నటు వంటి సమస్యల పై దృష్టి సాధిస్తానని, అధిక మొత్తంలో నిధులను విడుదల చేసి మొగుళ్లపల్లి మండల కేంద్రం రూపురేఖలను మార్చే విధంగా కృషి చేసి, మరో గంగాదేవిపల్లిగా మొగుళ్లపల్లి మండల కేంద్రాన్ని తీర్చిదిద్దుతానన్నారు. సర్పంచ్ చాట్ల విజయ -రవీందర్ దంపతులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన మొగుళ్లపల్లి గ్రామ ప్రజానీకానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు నమ్మి ఓటు వేసి ఆదరించి హక్కున్న చేర్చుకొని భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజల ఆశలను వమ్ము చేయకుండా నిరంతరం పాలకూడిగా కాకుండా ప్రజల సేవకుడిగా పనిచేస్తానని చాట్ల విజయ-రవీందర్ దంపతులు అన్నారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా రెండా విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ సుడిగాలి పర్యటన

సంగారెడ్డి డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......

సంగారెడ్డి జిల్లా రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలంలోని సుల్తాన్పూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ బూత్ ఏర్పాటు క్యూలైన్ నిర్వహణతో పాటు వికలాంగుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పోటీ చేస్తున్న అభ్యర్థులకు సెల్ లో కూడా చెమటలు



పట్టిస్తున్నావ్ ఓటర్లు పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థుల వద్ద మద్యం డబ్బులు తీసుకొని నాకెందుకులే గొడవలు అంటూ తమ పనులు నిమిత్తం వెళ్ళి పోతున్న ఓటర్లు ప్రశాంతమైన



వాతావరణంలో సర్పంచ్ ఎన్నికలు. సుడిగాలి పర్యటనలో కలెక్టర్ నిర్వహించిన ప్రత్యక్షమైన ఓటర్లలో అడిగి తెలుసుకున్నారు శివంపేటలో జరిగిన సంఘటనని ఆమె తెలియజేశారు.

# జీపీ పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**- బోయినపల్లి, తంగళ్ళపల్లి మండలాల్లో సందర్శన**



సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 14, తెలంగాణ పత్రిక

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. బోయినపల్లి, నీలోజిపల్లి గ్రామాల్లోని పాఠశాలలు ఇంచార్జి కలెక్టర్, తంగళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఓటింగ్ సరళిని పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. పోలింగ్ కేంద్రంలో ఆవరణలో పరిశీలించారు. ఓటింగ్ పూర్తి అయిన తర్వాత చేపట్టనున్న ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై సూచనలు చేశారు.పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి, తహసీల్దార్లు నారాయణ రెడ్డి, జయంత్, ఎంపీడీఓలు జయశీల, లక్ష్మీనారాయణ, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**- పూదూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం**

**- ఉప్పల్ డివిజన్ లో పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే దిశానిర్దేశం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక

గ్రేటర్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ నేతలకు పిలుపు ఇచ్చారు శనివారం ఉప్పల్ లో పార్టీ సీనియర్ నాయకులు పూదూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఉప్పల్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నిత్యం ప్రజల్లో ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు బీఆర్ఎస్ పార్టీకి ఉప్పల్ కంచుకోట అని నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో హున్సా గ్రామం నుంచి మరకల్ శివకుమార్ బారి మెజార్టీతో గెలుపొందారు



తెలంగాణ పత్రిక బోధన్ మండలం. డిసెంబర్. 14.

నిజాంబాద్ జిల్లా సాలూరు మండలంలోని మొదటి విడత ఎన్నికల్లోబారి మెజార్టీ 978. ఓట్లతో. గెలిచిన మరకల్ శివకుమార్ తన గ్రామాన్ని అభివృద్ధి చేయడం అలాగే గ్రామంలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు పెండింగ్లో ఏ పనులు ఉన్న తాను చేయిస్తానని చెప్పడం జరిగింది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని శాంతిభద్రల ను కలుపుకొని పోవటంలో తన వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు ఈరోజు బోధన్ మండలంలోని టిడిపి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంకు బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి రావటం. హున్సా గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గెలిచిన మరకల్ శివకుమార్ సుదర్శన్ రెడ్డి గారికి గజమాలతో సత్కరించి శాలువా సన్మానం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శీల శంకర్ తమ గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలతో ఎమ్మెల్యే గారి నీ సన్మానించడం జరిగింది మరియు వార్డు మెంబర్ల అందరిని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సన్మానించడం జరిగింది ఇట్టి సన్మాన కార్యక్రమానికి హున్సా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కాబట్టి పండగ వాతావరణం ఏర్పడింది.

## మొట్లపల్లి గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన నరహరి వెంకటరెడ్డి.

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,( తెలంగాణ పత్రిక) డిసెంబర్, 14



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా జయ శంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్ళ పల్లి మండలం మొట్ల పల్లి గ్రామా పంచాయితీ ఎన్నికలలో నరహరి వెంకట్ రెడ్డి. ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా అయన విలేకర్‌ల సమావేశంలో మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాల నుండి రాజకీయ చదరంగంలో గ్రామస్తులు నన్ను ఆశీర్వదిస్తు న్నారని, తన సతీమణి నరహరి పద్మ ను 2019లో జరిగిన సర్పంచ్ ఎలక్షన్లో గెలిపించుకుని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు తీసుకున్న గ్రామం అని ఇప్పుడు కూడా గ్రామ ప్రజల దీవెన లతో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఓటు వేసిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి.



మెదక్ ప్రతినిధి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 14:- న్యూస్

మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని కోనాపూర్ గ్రామంలో మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండో విడుత సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద కుటుంబ సభ్యులకు కలసి వచ్చి ఓటు హక్కును పద్మ దేవేందర్ రెడ్డి వినియోగించుకున్నారు. వీరితో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి, కుమారుడు పునీత్ రెడ్డి, కోడలు దీపికా రెడ్డిలు కూడా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన కుల సంఘం



భిక్కనూరు, డిసెంబర్ 14 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని హరిజనవాడకు చెందిన మిద్దె మల్లయ్య గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుతూ ఆదివారం తెల్లవారుజామున స్వర్గస్తులైనారు వారి కుమారుడు మహేష్‌కు అంత్యక్రియల నిమిత్తం మాదిగ కుల సంఘం పెద్దలు 10వేలరూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమం లో కుల సంఘం పెద్దలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## కుప్పర్తి క్యాంప్ నూతన సర్పంచ్ మేదర్ మెట్ల సతీష్ నీ సన్మానించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.



తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 14 సాలూరా మండలం :

బోధన్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఆదివారం రోజు టిటిడి కళ్యాణమండపం లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సాలదారులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాలూరు మండలం పరిధిలోని కొప్పర్తి క్యాంప్ గ్రామ ఎన్నికలో ఎన్నుకున్న వార్డు సభ్యులు సర్పంచ్ మేదర్ మెట్ల సతీష్, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని పూలమాల వేసి మర్యాద పూర్వకంగా కలిసినారు. అనంతరం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కొప్పర్తి క్యాంప్ గ్రామ పంచాయతీకి ఎన్నికైన వార్డ్ సభ్యులను సర్పంచ్ సతీష్ నీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయం లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వ ద్వారా కేటాయించే నిధులను సమగ్ర గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత పోలింగ్ ప్రక్రియ

**- వృద్ధ ఓటరును పలకరించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి ,డిసెంబర్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

2వ విడత సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఎన్నికలలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధ ఓటర్లను కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడారు. ఈ సందర్భం గా వృద్ధురాలితో మాట్లాడిన కలెక్టర్ ఆమె యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వయస్సు, ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం అభినంద నీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు





తప్పనిసరిగా ఓటు వేయాలని, ముఖ్యంగా యువతతో పాటు వృద్ధులు కూడా చురుకుగా ఎన్నికలలో పాల్గొనడం ఎంతో అభినందనీయమని అన్నారు. అనంతరం మధ్యాహ్నం 2.00గంటలకు ప్రారంభ మైన కౌంటింగ్ కేంద్రాలు ఎల్లారెడ్డి నియోజక వర్గం లోని లక్ష్మాపూర్, లింగం పేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి కౌంటింగ్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఇందులో సబ్ కలెక్టర్ కిరణ్మయి RDO పార్థ నరసింహా రెడ్డి, పోలింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే రాజకీయ ప్రస్థానం వార్డు మెంబర్ నుండి సర్పంచ్ పదవి వరకు

**- అంచలంచెలుగా ఎదిగిన పోతుగల్ గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) డిసెంబర్, 14

చదువుతున్న క్రమంలో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించిన గుండె ఆయనది. విద్యార్థి నాయకునిగా రాజకీయ రంగ ప్రవేశం చేసి డిగ్రీ వరకు విద్యనభ్యసించిన ఎలిగేటి తిరుపతి తల్లి దండ్రులది 30ఏళ్ల రాజకీయ అనుభవం. ఎంతో మంది వారి స్వార్థం కోసం ఎన్నో పార్టీలు మారిన వారు ఉన్నారు. కానీ వారు మాత్రం జాతీయ భావాలు కలిగిన బిజెపిలోనే ఉంటూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ క్రమంలో తిరుపతి తల్లి ఎలిగేటి సులోచన-సమ్మయ్యలు 2006లో జరిగిన జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో బిజెపి పార్టీ నుండి ముల్కలపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచి భారీ మెజార్టీతో గెలుపొందారు. తల్లిదండ్రుల రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న తిరుపతి దేశ సమైక్యత భావాలను అలవర్చుకొని భారతీయ జనతా పార్టీని మొగుళ్ళపల్లి



మండలంలో పటిష్టం చేసేందుకు విశేష కృషి చేస్తున్నారు. ప్రస్తుతం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా, మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయన 2019లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో వార్డు సభ్యునిగా నిలబడి విజయం సాధించారు. ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటూ..ఆయన పోతుగల్లు గ్రామంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం, యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలను ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలతో యువతలో మంచి ఇమేజ్ ను పొందిన ఎలిగేటి తిరుపతిని ఎలాగైనా సర్పంచ్‌గా గెలిపించుకోవాలని గ్రామ ప్రజలు భావించారు. ఈనెల 11న జరిగిన మొదటి విడుత సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన తిరుపతిని గ్రామ ప్రజలు ఆదరించి..అక్కున చేర్చుకున్నారు. ఓటు అనే ఆయుధంతో అధికార కాంగ్రెస్ పార్టీని చిత్తు చేశారు. ఈ సందర్భంగా తనను నమ్మి ఓటు వేసిన గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, గ్రామంలో నెలకొన్న సమస్య లన్నింటినీ గ్రామస్తులు, పెద్దల సహకారంతో పరిష్కారం చేస్తానన్నారు. భరతమాత సేవకై ప్రధాని నరేంద్రుడైతే పోతుగల్లు గ్రామ అభివృద్ధికి మన తిరుపతి అని గ్రామస్తులు విశ్లేషించుకోవడం గమనార్హం.

# గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించండి

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక (డిసెంబర్, 14)

గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేట మండలంలోని లినేరేడుపల్లి, అప్పయ్యపల్లి, ప్రగతిసింగారం, కాట్రపల్లి, సాధనపల్లి, సూర్యనాయక్ తండా, గంగిరేణిగూడెం, వసంతాపూర్ గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్



అభ్యర్థుల గెలుపు కొరకు ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ముఖ్య నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పని చేయాలన్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఓదెల సర్పంచ్ అభ్యర్థి బోడకుంటి చిన్నస్వామి

ఓదెల డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక)

సాదరణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఓదెల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బోడ కుంటి చిన్నస్వామి మొదటి నుండి తమ స్థాయిలో ప్రచారంలో దూసుకు వెళ్తున్నాడు తన వెంట అనేక మంది ప్రజలు ప్రచారం లో పాల్గొంటూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం జోరుగా తాగిస్తున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి బోడ కుంటి చిన్నస్వామి మాట్లాడు తూ ఓదెల గ్రామానికి గత పది 15 సంవత్సరాల నుండి రాజకీయంగా అనేక సేవలు చేస్తూ ప్రజల యొక్క అభిమానాన్ని చూరగొనడం జరిగిందని అందుకోసం సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్తానని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీర్వాదంతో సర్పంచ్‌గా భారీ మెజార్టీ తో గెలిపించాలని ప్రజలను కోరడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా రాజకీయంగా తమకెంతో




అనుభవం ఉన్నదని గ్రామ ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కావాలో తమకు పూర్తి అవగాహన ఉన్నదని అలాంటి సమస్యలను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లి. ఓదెల గ్రామాన్ని ఒక నెంబర్ వన్ గ్రామంగా తీర్చిదిద్దు తానని అన్నారు అదేవిధంగా మండలంలో అనేక ప్రభుత్వ కార్యాలయాలు సొంత భవనాల నిర్మాణం చేయడం కోసం అదే విధంగా కోర్టు సొంత భవనం నిర్మాణం చేయడం కోసం సబ్ పోస్ట్ ఆఫీస్ నిర్మాణం అంగన్వాడి కేంద్రాలను. సుందరీకరణగా నిర్మాణం చేసి అందుబాటులోకి చేస్తామని అదేవిధంగా ఆయుర్వేదిక్ హాస్పిటల్ నిర్మాణం కూడా చేపడతామని అన్నారు అంతే కాకుండా ఓదెల రైల్వే స్టేషన్ అభివృద్ధి చేస్తానని ఓదెల మల్లికార్జున స్వామి ఆలయానికి మంచి అభివృద్ధి అయ్యేందుకు సహకరిస్తానని అన్నారు. భారీ మెజార్టీతో ఆశీర్వదించి ఓటేస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని చిన్నస్వామి తెలియ జేశారు.

# పల్లెల్లో ఆత్మీయ పలకరింపులు జోరుగా విందులు

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక ):

ఎన్నికల నేపథ్యంలో పలెల్లో ఆత్మీయ పలకరింపులు మొదలయ్యాయి. గ్రామాల్లో ఓటర్లను ప్రసన్నం చేసు కునేందుకువిందులు జోరందుకున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో ప్రతీ ఓటు కీలకం కావడంతో వలస వెళ్లిన వారికి ఫోన్లు చేసి అన్నా నమస్తే. బాబాయ్ నమస్తే అంటూ గ్రామానికి వచ్చి తమకు ఓటు వేయాలని అభ్యర్థులు కోరుతున్నారు. గ్రామానికి వస్తే రవాణా ఖర్చులతో పాటు ఇతర ఖర్చులు ఇస్తామంటూ బుజ్జగిస్తున్నారు. ఉదయం వేళల్లో ఇంటింటికి తిరు గుతున్న అభ్యర్థులు మధ్యాహ్నం కాగానే ఓటర్లను ఆకట్టుకునేందుకు మందు, విందు




ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లిన వారిని సాయంత్రం కలిసి తమకే ఓటు వేయాలని వేడుకుంటున్నారు.

**గెలుపు కోసం పడరాని పాట్లు**

గ్రామాల్లో సర్పంచ్‌లు,వార్డు సభ్యులు గెలుపు కోసం పడరాని పాట్లు పడుతున్నారు.ఓటర్ల అవసరాలను తీరుస్తూ గెలిస్తే పథకాలు ఇప్పిస్తామని ఆశ చూపుతూ ఓటు వేయాలని కోరుతున్నారు. వృద్ధాప్య, వితంతువు పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇప్పి స్తామంటూ హామీల వర్షం కురిపిస్తున్నారు. గ్రామాల్లో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తామని ఓట్లు అడుగుతున్నారు.

# సర్పంచిగా గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

- బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి.
- మడిపల్లి గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగారపు సుమలత రఘుబాబు.
- మడిపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల సదానందం గౌడ్..

హుజురాబాద్ డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక)





జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగారపు సుమ లత రఘుబాబు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మడిపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల సదానందం గౌడ్ అన్నారు. ఆదివారం రోజున మడిపల్లి గ్రామంలోని శాంతినగర్, ఎస్టి కాలనీలలో మడిపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగారపు సుమలత రఘు బాబుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా మడిపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల సదానందం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం పథకం, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు సౌకర్యం, షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లతో పాటు ,బీసీ కుల గణన, రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు గురుకులాలలో ఉచిత విద్యతో పాటు స్కాలర్షిప్ సౌకర్యం ఉన్నత చదువులు చదివి విద్యావంతురాలు అయినటువంటి గంగారపు సుమలత రఘుబాబు ను మడిపల్లి గ్రామ సర్పంచ్ గా బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మడిపల్లి గ్రామాన్ని రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితల ప్రణవ్‌బాబుల సహకారంతో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధులకు, వితంతువులకు మరియు వికలాంగులకు పెన్షన్లు డ్రైనేజీ కాలువల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం, వీధి దీపాల సౌకర్యం, భూలక్ష్మి మహాలక్ష్మి ప్రతిష్టాపన, శివాలయం నిర్మాణం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన మడిపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొర్నె సంతోష్, ఒగ్గు కుమార స్వామి, అప్పల రవి, అంబాల రాజు, చిన్నవేన రమేష్, గడ్డం రాజిరెడ్డి, వడ్లూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల

- చిల్కానగర్ డివిజన్లో 100% పనులు పూర్తి చేస్తా కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక



చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ లోనీ శివాలయం ప్రాంతంలో జరుగుతున్న డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు అనంతరం డివిజన్ మాజీ అధ్యక్షులు చేర్యాల శ్రీనివాస్ శివాలయం వెనకాల వీధులలో నూతన స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ లు సీసీ రోడ్లో బాగా దెబ్బతిన్నాయని బస్తీ వాసులతో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కు తెలపడం జరిగింది అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమూద్ సైనాజ్ చిల్కానగర్ మర్రిచెట్టు ప్రాంతంలో అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల సమీపంలో గల స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్లు సిసి రోడ్లు బాగా దెబ్బతిన్నాయని బస్తీ వాసులతో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ గారికి చూపించడం జరిగింది. అనంతరం గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి AE రాధిక గారికి తో మాట్లాడుతూ వెంటనే పైన వివరించిన ప్రాంతాల్లో నూతన సీసీ రోడ్ల కొరకు మరియు స్టార్మ్ వాటర్ డ్రైన్ల కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కొకొండ జగన్ ,మాస శేఖర్, పరునంది నర్సింగ్ రావు, షఫీ,హనీఫ్,సుందర్,రామచందర్,శ్యామ్ బంటి, బస్తీ వాసులో బస్తీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వెంకటాపురం మండలంలో మేజర్ గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కుడుముల స్వరూప రాణి గుర్తు టూత్ పేస్ట్ ఇంటింటి ప్రచారం జోరు.

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 14





ములుగు జిల్లా వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా కుడుముల స్వరూప రాణి పోటీ చేయుచున్నారు. కుడుముల స్వరూప గారి ఎన్నికల గుర్తు టూత్ పేస్ట్ పై, మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి కుడుముల స్వరూప రాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించి మన గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించ గలరని కోరి ప్రార్థిస్తున్నాం. మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు నన్ను గెలిపిస్తే, 1, మేజర్ గ్రామపంచాయతీ లో ప్రజలు కడుతున్న ఇంటి పన్నుల పై 50% రాయితీ ఇస్తాం మరియు ఇంటి పన్ను పాత బకాయిల ను రద్దు చేస్తాం. 2, లింక్ డ్రైనేజీ వ్యవస్థతో మురికి నీరు పూర్తిగా ఊరు బయటకు పంపించే విధంగా కృషి చేస్తాం, 3, నిరుపేదలకి ఇల్లు మంజూరయ్యే విధంగా కృషి చేస్తాం, 4, గ్రంథాలయానికి పర్మనెంట్ బిల్డింగ్ ఏర్పాటు చేస్తాం, 5,రైతులకు విశ్రాంతిభవనం నిర్మిస్తాం 6, మెయిన్ రోడ్డు పై దుమ్ము లేవకుండా రోజుకు రెండుసార్లు నీటితో తడుపుతాం. ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే, నేను ఇచ్చిన హామీలు అభివృద్ధి చేసి చూపిస్తాను.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు పట్టం కట్టండి

- గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- పరకాల ఎమ్మెల్యే "రేవూరి "

ఆత్మకూరు : డిసెంబర్ 14, (తెలంగాణ పత్రిక):



గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచినఅభ్యర్థులను గెలిపించినట్లయితే గ్రామాలు అభివృద్ధికి నోచుకుంటాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత కటాక్షపుర్ గ్రామం నుండి ప్రచారం చేపట్టారు. సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ షబాన గఫూర్, హౌస్ బుజుర్గు సయ్యద్ మౌలా, నీరుకుల నీలం రాజు, పెంచికలపేట మందపల్లి జయమని రవీందర్,మలక్పేట బుస పద్మ, గూడెపాడు పరికి రమేష్ బాబు, పెద్దాపురం, ఎలకటి రజిత రవి, అక్కంపేట ముద్దం సాంబయ్య, కామారం లక్కర్సు రజిత రాజు, అగ్రంపాడు నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. కాగ బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాటు రాష్ట్రంలోని గ్రామాలను ధ్వంసం చేసిందని అభివృద్ధి నోచుకోలేక వెనుక పడ్డాయని, ఇచ్చిన హామీలు నెరవేర్చుకోలేక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది గ్రామాల్లో కూడా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందినట్లయితే గ్రామాలు అభివృద్ధి దిశలో పయనిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కమలాపురం రమేష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి కక్కర్లరాజు, మండల ఉపాధ్యక్షులు చిదురాల శ్రీనివాస్ రెడ్డి, ఎండి బాబుమియా (చిరు), బీరం రాజిరెడ్డి(ఐకె), ఒరుగంటి కరుణాకర్ రెడ్డి, కొత్త విజయేందర్ రెడ్డి, కందికొండ రఘుపతి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వన్ ఛాంపియన్ క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవం

- కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక

తెల్లాపూర్ జీహెచ్ఎంసీ పరిధిలో మహేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన వన్ ఛాంపియన్ క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామాజిక సేవాకర్త, యువ నాయకుడు మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి క్రికెట్ అకాడమీల పాత్ర కీలకమని పృథ్వీరాజ్ తెలిపారు. క్రీడల ద్వారా యువతకు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు, క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు.




# బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో అన్నదానానికి విరాళం



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ జిహెచ్ఎంసి బీరంగూడ గుట్టపై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో పనిచేస్తున్న సురేష్-రూప దంపతులు మూడు 30 కిలోల భగవాన్లను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో అన్నదాన కార్యక్రమానికి ఉపయోగించుకునేలా భగవాన్లను స్వీకరించారు. భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, ప్రధాన అర్చకులు ప్రహల్లాద, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు చంద్రశేఖర్,కమిటీ సభ్యులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి



తెలంగాణ పత్రిక/కొల్చారం/పోతంశెట్టిపల్లి

గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి కత్తెర గుర్తుకు ఓటు వేయండి సర్పంచుగా గెలిపించండి దగ్గరుండి పనులు చేయిస్తానని పోతంశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి గాండ్ల యాదగిరి వేడుకున్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో సర్పంచి అభ్యర్థి గాండ్ల యాదగిరితో పాటు మాజీ సర్పంచ్ గడ్డమీది నాగరాణి భర్త నర్సింలు,ముదిరాజ్ సంఘం నాయకులు పాటు పెద్ద సంఖ్యలో మహిళలు ఆదివారం రోజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటరు దగ్గరికి వెళ్లి కత్తెర గుర్తుకే ఓటేసి సర్పంచ్‌గా ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి గాండ్ల యాదగిరి మాట్లాడుతూ కత్తెర గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే ప్రజా బలంతో ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని నిధులను మంజూరు చేయించి అభివృద్ధి చేయిస్తానన్నారు. ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అందేలా చూస్తానన్నారు. ఈసందర్భంగా గడ్డమీది నరసింహులు మాట్లాడుతూ గతంలో చేసిన అభివృద్ధి పనులు చూపిస్తూ ఓట్లు అడుగుతున్నామని ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. కత్తెర గుర్తుకే ఓటు వేసి గాండ్ల యాదగిరి ని సర్పంచ్ గా గెలిపించాలని ప్రజలను కోరారు.

# పలువురిని పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్



సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 14, తెలంగాణ పత్రిక

ఇటీవల మరణించిన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం మాజీ ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ-స్వామి తల్లి నాగుల లచ్చవ్వ,సంకెపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డవేణి మల్లేశం తల్లీ రెడ్డవేణి దేవవ్వ కుటంబ సభ్యులను,వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖమ్మం గణేష్ తాత ఖమ్మం వెంకటయ్య దశ దినకర్మ కు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..

# ఓదెల మల్లన్న కు ఘనంగా పట్నాలు

ఓదెల డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక)



జిల్లాలోని అతిపెద్ద శైవ పుణ్యక్షేత్రమైన ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున ఆలయంలో ఆదివారం అత్యధికంగా భక్తులు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు కోరుకున్న వారికి కొంగుబంగారమైన ఓదెల మల్లన్న స్వామికి తమకు అనుకున్న కోరికలు తీర్చడంతో అనేక పూజ కార్యక్రమాలు పట్నాలు వేశారు జిల్లాల నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి భారీగా భక్తులు చేరుకొని మొక్కలు చెల్లించుకున్నారు స్వామివారికి పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మహా పడిపూజలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక**

చర్లపల్లి అయ్యప్ప సేవా సమితి రామాలయం ఆధ్వర్యంలో సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయము చర్లపల్లి జరిగిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నేమూరీ మహేష్ గౌడ్ అయ్యప్ప స్వామి భక్తులు స్వాములు కాలనీ వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ మినీ శిల్పరామంలో అలరించిన కూచిపూడి నృత్యం




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక**

ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం చందాన డాన్స్ అకాడమీ గురువర్యులు కూచిపూడి నాగ చందన శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.శుక్లమ్ భరధరం జతిస్వరం చంద్రచూడా అష్టలక్ష్మి గోవిందా నామాలు తాండవ నృత్యకారి శ్యామలే మీనాక్షి గణేష్ పంచరత్న మహా లక్ష్మి అష్టకం భావములోన సతులాల కృష్ణం కలయసఖీ రామాయణ శబ్దం మొదలైన అంశాలను కళాకారులూ పల్లవి హర్షిత్ సహస్ర శాన్వి కృష్ణ కుషిత సమన్వి ధన్విక గౌరి తనుష్య మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

## రాజీవ్ గాంధీ పార్క్ సందర్శించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ రాజీవ్ గాంధీ పార్క్ ను రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే అన్ని విధాలుగా పార్కును అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.

## తడుక నాగభూషణంకు ఎమ్మెల్యే సత్కారం



**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక**

ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన తడుక నాగభూషణంను ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రిటైర్డ్ ఉపాధ్యాయుడిగా విశాల అనుభవం కలిగిన నాగభూషణం జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆయన సేవలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు తన వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అంది స్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో TSGREA ఆర్.సి.పురం యూనిట్ కార్యదర్శి చెరుకు రాములు, ఖజాంచి జి.బస్వరాజ్, నాయకులు పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి

**తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ వనపర్తి జిల్లా 14 డిసెంబర్ 2025**

మండల పరిధిలోని శ్రీరంగాపూర్, నగరాల మొదటి సెంటర్, నగరాల రెండో సెంటర్, సెంటర్ నగరాల మూడో సెంటర్, మరియు షేర్ పల్లి గ్రామాల్లో వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మెగా రెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా విస్తృతంగా పాల్గొన్నారు. మొదటగా శ్రీరంగాపూర్ గ్రామంలో చటమోని రామచంద్రయ్య హ్యాండ్ బ్యాగ్ గుర్తుకే ఓట్లు వేసి సర్పంచ్ ను, వార్డ్ మెంబర్లను వారికి వచ్చిన గుర్తులపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు,.వీరి ద్వారా గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు చాలా ఉన్నాయి వాటన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేర్చుకొని మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలియజేశారు తదుపరి నగరాల మొదటి సెంటర్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మహదేవ్ కత్తెర గుర్తుపై ఓట్లు వేసి, వార్డు మెంబర్లకు వారికి వచ్చిన గుర్తులపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రజలను కోరారు. నగరాల గ్రామంలో అనేక సమస్యలు అట్లే ఉన్నాయి. ఇప్పుడు ఒక్కొక్కటిగా ఇందిరమ్మ రాజ్యంలో నెరవేర్చుకోవడం జరుగుతుంది. మీరందరూ మహదేవును గెలిపించండి మీ సమస్యలు ఏవి ఉన్న తీర్చడానికి నేను సిద్ధంగా ఉన్నానుఅని వారు తెలియజేశారు. నగరాల గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు కూడా ప్రత్యేక శ్రద్ధతో మంజూరు చేయడం జరిగింది అన్నారు. అలాగే మన గ్రామంలో కరెంటు లో వోల్టేజ్ లేకుండా సబ్స్టేషన్ కూడా మంజూరు చేయడం జరిగింది అన్నారు. రెండో సెంటర్ నుంచి మూడో సెంటర్ వరకు బీటీ రోడ్డు మంజూరు చేయడం జరిగింది అన్నారు. అలాగే బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది ఇంకా చాలా పనులు ఉన్నాయి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ప్లాటు మరియు పునరావాసం అందలేదు



అది మనమే చేస్తామని మీ గ్రామాన్ని దత్తత తీసుకుని నగరాల రూప రేఖలు మార్చే పని నేను చేస్తాను అని తెలిపారు ఇంకా మహిళలకు 2500 రూపాయలు అవి కూడా చేస్తామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన విషయాన్ని గుర్తు చేస్తూ అలాగే వడ్డీ లేని రుణాలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మీ అందరి కోసం నేను అహర్నిశలు పని చేస్తాను అలాగే మహాదేవ్ సర్పంచ్ గా పనిచేస్తారని వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. తేదీ 14 డిసెంబర్ 2025 ఆదివారం మండల పరిధిలోని శ్రీరంగాపూర్, నగరాల మొదటి సెంటర్, నగరాల రెండో సెంటర్, సెంటర్ నగరాల మూడో సెంటర్, మరియు షేర్ పల్లి గ్రామాల్లో వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మెగా రెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా విస్తృతంగా పాల్గొన్నారు. మొదటగా శ్రీరంగాపూర్ గ్రామంలో చటమోని రామచంద్రయ్య హ్యాండ్ బ్యాగ్ గుర్తుకే ఓట్లు వేసి సర్పంచ్ ను, వార్డ్ మెంబర్లను వారికి వచ్చిన గుర్తులపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు,.వీరి ద్వారా గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు చాలా ఉన్నాయి వాటన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేర్చుకొని మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలియజేశారు తదుపరి నగరాల మొదటి సెంటర్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మహదేవ్ కత్తెర గుర్తుపై



ఓట్లు వేసి, వార్డు మెంబర్లకు వారికి వచ్చిన గుర్తులపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రజలను కోరారు. నగరాల గ్రామంలో అనేక సమస్యలు అట్లే ఉన్నాయి. ఇప్పుడు ఒక్కొక్కటిగా ఇందిరమ్మ రాజ్యంలో నెరవేర్చుకోవడం జరుగుతుంది. మీరందరూ మహదేవును గెలిపించండి మీ సమస్యలు ఏవి ఉన్న తీర్చడానికి నేను సిద్ధంగా ఉన్నానుఅని వారు తెలియజేశారు. నగరాల గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు కూడా ప్రత్యేక శ్రద్ధతో మంజూరు చేయడం జరిగింది అన్నారు. అలాగే మన గ్రామంలో కరెంటు లో వోల్టేజ్ లేకుండా సబ్స్టేషన్ కూడా మంజూరు చేయడం జరిగింది అన్నారు. రెండో సెంటర్ నుంచి మూడో సెంటర్ వరకు బీటీ రోడ్డు మంజూరు చేయడం జరిగింది అన్నారు. అలాగే బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది ఇంకా చాలా పనులు ఉన్నాయి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ప్లాటు మరియు పునరావాసం అందలేదు అది మనమే చేస్తామని మీ గ్రామాన్ని దత్తత తీసుకుని నగరాల రూప రేఖలు మార్చే పని నేను చేస్తాను అని తెలిపారు ఇంకా మహిళలకు 2500 రూపాయలు అవి కూడా చేస్తామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన విషయాన్ని గుర్తు చేస్తూ అలాగే వడ్డీ లేని రుణాలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మీ అందరి కోసం నేను అహర్నిశలు పని చేస్తాను అలాగే మహాదేవ్ సర్పంచ్ గా పనిచేస్తారని వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

**– ఇంటింటి ప్రచారంలో వార్డ్ సభ్యులుగా బరిలో ఉన్న కొంపల్లి రవి**

**ఆత్మకూరు : డిసెంబర్ 14, (తెలంగాణ పత్రిక):**

గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచి అభ్యర్థిని పాపని రూపా దేవి రవీందర్, వార్డు మెంబర్లుగా బరిలో ఉన్న బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆత్మకూరు మండల కేంద్రంలో 11వార్డ్ అభ్యర్థి కొంపెల్లి రవి అన్నారు. ఆదివారం ఇంటింటా ప్రచారంలో భాగంగా మాట్లాడారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ గ్రామాల్లో రోడ్లు, మిషన్ భగీరథ తో మంచినీటి



కొరత లేకుండా, కరెంటు 24 గంటలు అందించిం దని, ఆసరా పింఛన్లు, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో సఫలీకృతమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు కొంపెల్లి రవి గెలుపు కోసం శనివారం వార్డులోవిస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పాపని రూపాదేవి కత్తెర గుర్తుకు వార్డు సభ్యుడు కొంపల్లి రవి గౌను గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు. గ్రామ అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని రవి పిలుపు నిచ్చారు. వార్డులోని సమస్యలను తాను ముందుండి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా కొంపెల్లి రవి ఓటర్ల కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలు, కార్యకర్తలు మద్దతుదారులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గెలిపించండి

**– వాగొడ్డు రామన్నపల్లె సర్పంచ్ అభ్యర్థి కారింగుల స్వప్న–రాజేందర్ ని గెలిపించండి.**

**– గ్రామాన్ని దత్తత తీసుకుంటా..**

**– కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్.**

**హుజురాబాద్ డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక)**

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారంరోజు ఇల్లందకుంట మండలం వాగొడ్డు రామన్నపల్లె గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కారింగుల స్వప్న -రాజేందర్కి మద్దతుగా హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వడితల ప్రణవ్ ప్రచార నిమిత్తం పర్యటించారు. ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కారింగుల స్వప్న – రాజేందర్ ని ఆశీర్వదించి గెలిపించండి సదా మీ



సేవలో నిలబడే వ్యక్తి నిజాయితీ పరుడు నా ఆత్మీయ సోదరుడు ఊరు బాగు కోసం కృషి చేసిన వ్యక్తిని గుర్తించి ఓటు వేయండి అభివృద్ధికి నేను హామి ఇస్తున్నాను.ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ బల పరిచిన అభ్యర్థి కారింగుల స్వప్న రాజేందర్ని భారీ మెజారిటీతో గెలిపించండి. వాగొడ్డు రామన్నపల్లి



గ్రామాన్ని దత్తత తీసుకుంటా అని ప్రకటించారు. రామన్నపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి పెద్దయెత్తున చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించి కారింగుల స్వప్న రాజేందర్ ని సీరియల్ నంబర్1, ఉంగరం గుర్తు మీద మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి అని కోరారు. ప్రచారంలో గ్రామ ప్రజలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# మైనర్ అమ్మాయికి అబార్షన్ చేసిన ఆస్పత్రి యజమాన్యం

**– ఆస్పత్రి నీ వెంటనే సీజ్ చేయాలని యువకుల డిమాండ్**

**కామారెడ్డి ,డిసెంబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

మైనర్ అమ్మాయికి అత్యవసర పరిస్థితుల్లో స్కానింగ్ చేసి పిండాన్ని విచ్ఛిన్నం చేసినట్లు కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల ఒక ప్రైవేటు ఆసుపత్రి యజమాన్యం అంగీకరించినట్టు తెలుస్తోంది.అందులో ఆమెకు ప్రెగ్నెన్సీ బయట పడిందని పొంతన లేని సమాధానం చెప్పింది. ఈ విషయం మర్చి పోకముందే అబార్షన్ చేసిన ఆస్పత్రి యాజమాన్యం కూడా అదే రీతిలో వింత సమాధానం ఇచ్చినట్లుగా సమాచారం. ఈనెల 9న పెళ్లి కాని అమ్మాయికి అబార్షన్ చేసిన ఘటనపై జిల్లా వైద్యాధికారులు సంబంధిత ఆస్పత్రి యాజ మాన్యం, స్కానింగ్ సెంటర్ నిర్వాహకుడికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

ఈ నోటీసులపై ఇప్పటికే స్కానింగ్ సెంటర్ నిర్వాహకుడు స్పందించగా గడువు చివరి రోజైన శనివారం ఆస్పత్రి యాజమాన్యం కూడా జిల్లా వైద్యాధికారికి సమాధానం ఇచ్చినట్టుగా తెలిసింది. 'సదరు అమ్మాయి మా ఆస్పత్రికి తీవ్ర రక్తస్రావంతో అత్యవసర పరిస్థితిలో వచ్చింది. అప్పుడు ఆ అమ్మాయికి అబార్షన్ చేయాల్సి వచ్చింది. అంతేకాని మాకు ఇదంతా తెలియదు. మేము కావాలని చేయలేదు' అని అధికారులకు సమాధానమి చ్చినట్టుగా సమాచారం. ఈ వింత సమాధానంపై అధికారులు ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేసినట్టుగా తెలుస్తోంది. ఉన్నతాధికారులు ఈ విషయమై ఎంటీపీ కమిటీకి విచారణ చేయాలని సూచించినట్టుగా తెలుస్తోంది.

# పటాన్చెరు డివిజన్ పరిధిలో అభివృద్ధి పనుల పరిశీలన

**- కాలనీల్లో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఈరోజు పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిహెచ్ఎంసి నిధులు రూ.10 లక్షల అంచనా వ్యయంతో పటాన్చెరువులోని గొల్లబస్తిలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను యాదవ సంఘం అధ్యక్షులు దేవయ్య యాదవ్‌తో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, అలాగే





రోడ్డు నిర్మాణ దశలోనే డ్రైనేజీ మ్యాన్‌హోల్స్‌ను సక్రమంగా నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం శాంతినగర్ కాలనీలో డ్రైనేజీ జామ్ అవ్వడంతో మురుగునీరు రోడ్లపైకి వస్తోందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో, ఆయన వెంటనే స్పందించారు. HMWS & SB సూపర్వైజర్ గోవిందుతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. తదుపరి పటాన్చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# గ్రామంలో ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు హనుమాన్ దేవాలయ నిర్మాణానికి కృషి

**- గణేష్ పల్లి గ్రామ సర్పంచ్ లింగంపల్లి పద్మ-తిరుపతి దంపతులు**
**- ఎన్నో సమస్యలతో స్వాగతం పలుకుతున్న గణేష్ పల్లి గ్రామం**
**- ఎమ్మెల్యే గండ్ర సహకారంతో సమస్యలన్నింటిని పరిష్కరిస్తా**

జయ శంకర్ భూపాలపల్లి, జిల్లా ప్రతినిది (తెలంగాణ పాత్రక) డిసెంబర్ 14



గ్రామంలోని ప్రజలు ఆధ్యాత్మికత వైపు పయనించేలా ప్రజలలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించి వారిలో శాంతి, జ్ఞానం పెరిగేలా..ప్రజలలో దైవగుణం పెరిగేలా కృషి చేస్తానని, ఈ క్రమంలో గణేష్ పల్లి గ్రామంలో శిథిలావస్థలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని నూతనంగా నిర్మించేందుకు, ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు సహకారంతో ఎండోమెంట్ ద్వారా నిధులను తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని గణేష్ పల్లి గ్రామ సర్పంచ్ లింగంపల్లి పద్మ-తిరుపతి దంపతులు అన్నారు. ఆదివారం వారు విలేకరులతో ముచ్చటించారు. సర్పంచ్ గా గెలిచిన తాను డిగ్రీ వరకు విద్యనభ్యసించానని తెలిపారు. చదువుకున్న విద్యావేత్తగా తనకు సామాజికంగా సేవలు చేయడం ఇష్టమని, అందులో భాగంగానే గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్ కూలిపోవడంతో, ప్రజలకు ఎలాంటి మంచినీటి కష్టాలు రాకుండా ఉండేందుకు తన సొంత వ్యయం రూ.30 వేలతో రేకుల షెడ్ నిర్మాణాన్ని చేపట్టానని, ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో వాటర్ ప్లాంట్ కు బోర్ వెల్‌ను వేయించడం, గ్రామపంచాయతీ భవనానికి ప్రహరీ గోడ నిర్మాణంతోపాటు ఫ్లోరింగ్ చేయడంలాంటి పనులను చేపట్టారు. ప్రస్తుతం ఆమె గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీల నిర్మాణం, గ్రామ ప్రజలు వారి పంటచేనులకు సులభంగా వెళ్లేందుకు..గ్రామంలోని రైతులు, ప్రజల సహకారంతో మట్టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం, గ్రామ ప్రజల మంచినీటి సౌకర్యార్థం మంచినీటి బోర్ వెల్ నిర్మాణం చేపట్టడం, ప్రస్తుతం గ్రామ పంచాయతీకి విద్యుత్ లేక చీకటిమయంలో ఉంది. గ్రామంలో విద్యుత్ వెలుగులు విరజిల్లేలా..విద్యుత్ లైట్లు, గ్రామపంచాయతీ భవనానికి విద్యుత్ ను పునరుద్ధరించడం, స్మశాన వాటికకు సంబంధించిన బోర్ వెల్ మోటర్ ప్రస్తుతం కనబడడం లేదని, దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అలాగే గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి, పోస్ట్ ఆఫీస్ కు సొంత భవనాల నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తానని, ఎన్నో సమస్యలతో స్వాగతం పలుకుతున్న గణేష్ పల్లి గ్రామాన్ని సుందరీ కరణ చేస్తానని, మరో గంగాదేవి పల్లి గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో మాట్లాడి అధిక నిధులను తీసుకువస్తానని, గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులు..అండదండలు తనకు మెండుగా ఉన్నాయని, గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించినందుకు..వారి ఆశలను వమ్ము చేయకుండా నిరంతరం గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

# గ్రామానికి సేవ చేసే అవకాశం ఇవ్వండి

**- దండుమైలారం గ్రామాభివృద్ధికి బిట్ల సుదర్శన్ రెడ్డిని గెలిపించండి**
**- బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నిట్టు శ్రీశైలం**

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 14( తెలంగాణ పత్రిక ):



సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన బిట్ల సుదర్శన్ రెడ్డిని సర్పంచ్ ఎన్నికల్లో గ్రామస్థులు అత్యధిక ఓట్లు వేసి అఖండ మెజార్టిటీతో గెలిపించాలని బిజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నిట్టు శ్రీశైలం దండు మైలారం గ్రామస్థులకు పిలుపు నిచ్చారు. ఈ మేరకు శనివారం దండుమైలారం లో నిర్వహించిన గ్రామ సర్పంచ్ ఎన్నికల్ల ప్రచారానికి నిట్టు శ్రీశైలం హాజరై బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్ధి బిట్ల సుదర్శన్ రెడ్డి కత్తెర గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ శ్రీశైలం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ 5వేల పైచిలుకు ఓట్లు ఉన్న దండుమైలారం గ్రామ పంచాయతీ మరింతగా అభివృద్ధి చెందడానికి బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్ధి బిట్ల సుదర్శన్ రెడ్డిని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన సుదర్శన్ రెడ్డికి దండుమైలారం గ్రామం పై సంపూర్ణ అవగాహన ఉన్న నేపథ్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వచ్చారన్నారు. ఇప్పటికీ గ్రామంలో నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,వీధి దీపాల సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ గ్రామాల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడ ఉన్న చందంగా ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే సర్పంచి ఎన్నికల్లో దండు మైలారం సమస్యల శాశ్వత పరిష్కారానికి నిజాయితీపరుడైన బిట్ల సుదర్శన్ రెడ్డి కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన గ్రామస్తులకు పిలుపు నిచ్చారు. బిట్ల సుదర్శన్ రెడ్డిని గెలిపించిన అనంతరం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తో తనకు ఉన్న చొరవతో దండు మైలారం గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావడానికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కావున బిట్ల సుదర్శన్ రెడ్డి కి గ్రామస్తులు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దండు మైలారం మాజీ సర్పంచులు రమణమౌని మల్లేశ్వరి జంగయ్య,చీమల జగన్నాథం, మాజీ గ్రామ పంచాయతీ సభ్యులు గుతి కొండ వెంకట్రావు, బిజెపి బూత్ అధ్యక్షులు ఉదారి శివకుమార్ ముదిరాజ్, బిజెపి నాయకులు చింతల నరసింహ ముదిరాజ్, నరేష్ రజక, బిఆర్ఎస్ నాయకులు పొన్నాల జంగయ్య ముదిరాజ్, చీమల ధనరాజ్, యాట కుమార, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సాగుతున్న దుర్మార్గపు పాలన 420 హామీలు ఇచ్చి అమల్లో విఫలమైన కాంగ్రెస్

**- పెద్దమడూరులో గులాబీమయం**
**- రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

దేవరుప్పుల, డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక):





తెలంగాణ రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగుతున్నదని రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర విమర్శించారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో ఆయన పర్యటించి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దమడూరులో బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ నేతృత్వంలో ప్రజలు మహిళలు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి మాజీ మంత్రి దయాకర్ రావుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ మంతా పూర్తిగా గులాబీమయం అయింది. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పానుగంటి గిరి ని దయాకర్ రావు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దమడూర్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగంగా బిఆర్ఎస్, బిజెపి పార్టీలు బల పర్చిన అభ్యర్థి పానుగంటి గిరి గెలుపు కోరుతూ గ్రామంలో వాడ వాడనా ప్రచారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేశారు. అనంతరం దయాకర్ రావు మాట్లాడుతూ రెండేళ్లలో పెద్దమడూర్ గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో తట్టెడు మట్టి పోసిందే లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపి దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలవడం జరిగిందన్నారు, రైతు భరోసా, రైతు భీమా, యూరియా వంటివి ఏర్పాటులో కాంగ్రెస్ విఫలం అయ్యిందన్నారు. 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తయి నప్పటికీ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. పెద్దమడుర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ నేతృత్వంలో అనేక హామీలు పూర్తి చేస్తామని చెప్పారు. దేవ రుప్పుల మండలంలో అన్ని గ్రామాల సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఓట్లు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల ను, నాయకులను నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లాసుందర్రామిరెడ్డి, మండల నాయకులు, గ్రామ కమిటీ, గ్రామ నాయకులు, సర్పంచ్ అభ్యర్థి గిరితో పాటు వార్డుల అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి 15వ మహా పడి పూజ భక్తులతో కలిసి పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి



పటాన్‌చెరు నియోజకవర్గం డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక

భారతి నగర్ డివిజన్ పరిధిలో, ఎల్ఐజి సొసైటీ కార్యాలయం సమీపంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి 15వ మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అయ్యప్ప స్వామి వారి ప్రత్యేక పూజల్లో పాల్గొని, భక్తులతో మాట్లాడి వారి ఆధ్యాత్మిక విశ్వాసాన్ని అభినందించారు. ఈ ప్రాంతంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాలు మరింతగా వికసించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐజి కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, లక్ష్మణ్, యాది రెడ్డి, అనిష్‌తో పాటు కాలనీ పెద్దలు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్రికెట్ అకాడమీని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక

తెల్లాపూర్ పరిధిలో మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వన్ ఛాంపియన్ క్రికెట్ అకాడమీని ఆదివారం పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ పరిధిలో క్రీడలకు సంబంధించిన అకాడమీలు ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలిపారు. విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని, శారీరకంగా మరియు మానసికంగా బలంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మల్లా రెడ్డి, నాగరాజు, బాబ్జీ, కొమరయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కోతారి బ్రదర్స్ ఆశయాల స్మరణలో రక్తదాన శిబిరం

**- ఉప్పల్‌లో బజరంగ్ దళ్ జిల్లా సంయోజక ఆంగోత్ సునీల్ నాయక్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక

ఉప్పల్ జిల్లాలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ ఆంగోత్ సునీల్ నాయక్ ఆధ్వర్యంలో అయోధ్య రామమందిర సాధనకై తమ ప్రాణాలను అర్పించిన కరసేవకులు కోతారి బ్రదర్స్ ఆశయాలను స్మరించుకుంటూ ఉప్పల్ మండే మార్కెట్‌లోని హనుమాన్ దేవాలయం వద్ద రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడిందఈ శిబిరంలో 70 మందికి పైగా యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ సేవా భావాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు, జిల్లా సంయోజక్ సునీల్ నాయక్ మాట్లాడ సేవ సురక్ష సంస్కార్ ఈ మూడు ముఖ్యమైన లక్ష్యాలతో బజరంగ్ దళ్ వివిధ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజ సేవలో ముందుంటుందని ఈ మహోన్నత కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత సహకార దర్శి తోట భాను ప్రాంత భద్రంగాల సహ సంయోజక్ శ్రీకాంత్ అధ్యక్షులు శ రమేష్ నాయుడు సహ సంయోజక్ మూనుకుంట్ల మనోహర్ ఉదయ్ ఉప్పల్ ప్రఖండ్ సంయోజక్ బన్నీ, చిలుకానగర్ సంయోజక్ శివ నందు (లయన్) లిఖిత్ కార్తీక్ సాత్విక్ సంతోష్ రాజు కార్తీక్ రెడ్డి నిర్ణయి నిక్షై తదితర బజరంగ్ దళ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చరిత్ర తిరగరాసిన మార్వెల్లి



తెలంగాణ పత్రిక వట్టిపల్లి 14 డిసెంబర్

రెండో విడత ఎన్నికలలో భాగంగా వట్టిపల్లి మండలం మారవెల్లి గ్రామ పంచాయతీ ఎన్నికలలో చిన్నపట్ల మల్లీశ్వరి 267 మెజార్టీతో గెలుపొందడం జరిగింది ఇంతటి మెజార్టీ రావడం మొదటిసారని గ్రామస్తులు గుసగులలాడుకుంటున్నారు, ఈ గెలుపుకు కారణం బి అర్ ఏస్ పార్టీ చేసిన అవినీతి కరణం అంటూ ప్రజలు చెప్పుకొస్తున్నారు 10 సంవత్సరాలు పాలనలో గ్రామం లో చేసింది ఏమి లేదని గ్రామం లోని యువకులు, గ్రామ ప్రజలు చెప్పుకొస్తున్నారు.

## నందిమల్ల ఎక్స్ రోడ్డు సర్పంచ్ గెలుపొందిన విజయభారతి

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 14



అమరచింత మండల పరిధిలోని నందిమల్ల ఎక్స్ రోడ్డు గ్రామంలో విజయ భారతి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మండలంలోని మండల ములోని 14 గ్రామాల్లో రెండు గ్రామాలు ఏకగ్రీవం కావడం తో మిగిలిన 12 గ్రామాలకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ విజయభారతి మాట్లాడుతూ నా గెలుపుకు ప్రతి ఒక్కరిని హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానే వారు పేర్కొన్నారు.

## జూరాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిన్న నరసింహ ఘన విజయం

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 14



ఆత్మకూర్ మండల పరిధిలోని జూరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బల పరిచిన అభ్యర్థి గుడిసె చిన్న నరసింహులు తన సమీప అభ్యర్థి కావలి రామదాస్ పై 131ఓట్ల మెజార్టీతో ఆయన గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇంత ఘన విజయం సంబంధించి పెట్టిన జూరాల గ్రామ ప్రజలకు ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## తూంపల్లి సర్పంచ్ గా జి భావన దామోదర్ రెడ్డి



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 14

ఆత్మకూరు మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి జి భావన దామోదర్ రెడ్డి తన సమీప అభ్యర్థి అయిన ఉమా గోవర్ధన్ రెడ్డి పై 46 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు ఈ గెలుపుకు కారణమైన తూంపల్లి వీరరాఘ పురము గ్రామ ప్రజలకు వెళ్లవేల నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని నూతనంగా ఎన్నికైన సర్పంచు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన సర్పంచ్ నీ సన్మానించిన 1వ వార్డ్ సభ్యులు

గంగాధర, డిసెంబర్ 14, తెలంగాణ పత్రిక



గంగాధర మండలం గట్టు బుత్కూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మల్కాపురం రాజేశం - రాజేశ్వరి లను ఒకటవ వార్డు యూత్ సభ్యులు ఆదివారం రోజు సాయంత్రం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మల్కాపురం రాజేశ్వరి మాట్లాడుతూ నాపై నమ్మకంతో సర్పంచ్‌గా గెలిపించిన గ్రామస్తుల నమ్మకాన్ని కాపాడు కుంటానని గ్రామం లోను ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు తోడ్పడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లబత్తిని మునీందర్,గాజుల లింగమూర్తి, శ్రీనివాస్, వేణు, సాయి, కిట్టు, బాబు స్వామి, జగన్, నాగరాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు .

# మోడీ ఓటు చోరీకి వ్యతిరేకంగా పటాన్చెరువులో మోడీ దిష్టిబొమ్మ దహనం నిరసన ధర్నా

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక

బీజేపీ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న ఓటు చోరీకి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా పటాన్చెరు పట్టణంలో ఆదివారం మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి, పటాన్ చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొల్కురి నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ స్థాయిలో పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న ఆందోళన కార్యక్రమాలకు మద్దతుగా పటాన్‌చెరు పట్టణ జాతీయ రహదారి పై ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొల్కురి నర్సింహ రెడ్డి మాట్లాడుతూ, గత పార్లమెంట్ ఎన్నికలు, మహారాష్ట్ర మరియు బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మరియు




వారి భాగస్వామ్య పార్టీలు ఓడిపోతాయని అనేక సర్వేలు స్పష్టంగా తెలిపినప్పటికీ, ఎన్నికల కమిషన్‌పై ఒత్తిడి తెచ్చి ఈవీఎంలలో అక్రమ మార్పులు చేస్తూ ఓటు చోరీకి మోడీ–బీజేపీ ప్రభుత్వం పాల్పడిందని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో పోలైన ఓట్ల సంఖ్యకు లెక్కించిన ఓట్ల సంఖ్యకు మధ్య సుమారు రెండు లక్షల ఓట్ల తేడా ఉందని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు డిపాజిట్ కూడా రాకపోయినా, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందడం కూడా ఓటు చోరీలో భాగమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ కార్యదర్శి మతీన్, రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి గౌడ్, నాయకులు సురేష్, సుధాకర్, యువరాజ్, రవి ముదిరాజ్, సతీష్, అక్షిత్, మహిళా నాయకురాలు జ్యోతి, సుగుణ, లక్ష్మీ, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి శివారులో త్రుటిలో పేను ప్రమాదం తప్పింది

కామారెడ్డి, డిసెంబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన దంపతులు ఆదివారం కామారెడ్డి మీదుగా బంధువుల ఇంటికి దోమకొండ మండలం అంబర్పేట గ్రామానికి వెళుతున్నారు. అయితే సిరిసిల్ల రోడ్డు పూర్తిగా గుంతలమయంగా ఉంది. ఈ రోడ్డుపై బైక్ జంప్ అయ్యింది. దీంతో బైక్ వెనకాల కూర్చున్న తల్లి కూతురు ఒక ఉదుటన రోడ్డుకు అటువైపు పడిపోయారు. అదృష్టవశాత్తూ పసిగుడ్డ గడ్డిపై పడటంతో ఆమెకు ప్రమాదం తప్పింది. కొద్ది దూరంలోనే బండరాల్లో ఉన్నాయి. వాటిపైన తల్లి కూతురు పడ్డట్లయితే వారు మృతి చెందే వారిని స్థానికులు పేర్కొన్నారు.

**ఇదే దారిలో కలెక్టర్ అధికారుల ప్రయాణం..**

ఈనెల 11న మొదటి విడతలో సర్పంచ్ ఎన్నికలు కామారెడ్డి డివిజన్ పరిధిలో నిర్వహించారు. ఎన్నికల



ను పరిశీలించేందుకు ప్రతిరోజు కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, ఎస్పీ, ఆర్డిఓ తదితరులు మూడు రోజులు ఇదే రోడు గుండా ప్రయాణం చేశారు. అయినప్పటికీ ఆ గుంతల గురించి ఎవరు పట్టించు కోవడంలేదని స్థానికులు ఆ గ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధుల సైతం ఇదే దారిలో మాచారెడ్డికి వెళ్లి వస్తున్నారు. అయినప్పటికీ ఈ దారిలో ఉన్న గుంతలను మూసి వేయడానికి ఏ ఒక్క ప్రజా ప్రతినిధి కూడా అధికారులకు సూచించడంలేదని, అధికారులు చూసిన మాకెందుకులే అని వదిలేస్తున్నారని తద్వారా పెను ప్రమాదం జరిగితే కానీ అధికారులు స్పందించేటట్లు లేరని స్థానికులు పేర్కొంటున్నారు.

**ఆగస్టు నెలలో కురిసిన వర్షాలకు రోడ్లు ధ్వంసం అయింది.**

ఈ సంవత్సరం ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయి. ప్రభుత్వం వెంటనే రోడ్ల మరమతులకు నిధులను విడుదల చేసింది,అక్కడక్కడ ప్యాచ్ వర్క్‌లు చేయడం జరిగింది. ఆ ప్యాచ్ వర్క్ చేసిన పది పదిహేను రోజుల్లోనే వారు వేసిన కంకర పైకి తేలిపోయింది దానితో వాహన దారులు ప్రమాదాల గురవుతున్నారు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది అధికారులు వెంటనే చొరవ తీసుకొని సాగర్ గుత్తి దారిపై చర్యలు తీసుకోవాలని రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత ఎన్నికల పోలింగ్

**- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య**

**- ఎన్నికల జనరల్ అబ్జర్వర్ కార్తీక్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**

సంగారెడ్డి, డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య చౌటుకూరు మండలంలోని చౌటకూర్, సుల్తాన్ పూర్ గ్రామపంచాయతీలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని, పోలింగ్ కేంద్రంలోని ఏర్పాట్లను,వసతులను పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంపు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన వీల్ చైర్స్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఆదివారం రెండవ విడతలో 229 సర్పంచ్ స్థానాల



కు, 1941 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కలెక్టర్ పర్యవేక్షణలో ఆందోల్, చౌటకూర్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్పల్లి, జహీరాబాద్ మండలాల పరిధిలో ఓటింగ్, కౌంటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామని, 436 కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపించామని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని పరిశీలిచడంతో పాటు, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగిందన్నారు. అనంతరం మధ్యాహ్నం 2.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా చర్యలు చేపట్టారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి సులానూర్, తాడ్దాన్ పల్లి, గొంగ్లూరు, సంగు పేట, డాకూర్, మర్వెల్లి, వట్పల్లి, నాగులపల్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని, ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఆందోల్ మండలం డాకూర్, బ్రాహ్మణపల్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రెవిన్యూ డివిజనల్ అధికారి పాండు పాల్గొనగా, జనరల్ అబ్జర్వర్ వెంట హౌసింగ్ పీడీ చలపతిరావు, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వన దుర్గమ్మ చల్లంగా చూడమ్మా ఆదివారం భక్తులతో జనసంద్రమైన ఏడుపాయల క్షేత్రం

**- వన దుర్గమ్మకు పళ్ళు మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**- మంజీరా లో పుణ్యా స్నానమాచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు**

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 14:(తెలంగాణ పత్రిక)



ఎటు చూసినా జనమే జనం అందరిలో భక్తి భావం ఆధ్యాత్మిక వాతావరణం.. ఆలయం చుట్టూ పచ్చని చెట్లు గలగల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే వాతావరణం ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గ మాత క్షేత్రం సొంతం. ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయల భక్తులతో జనసంద్రమైంది. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, సారెతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. వెండి కళ్ళు, కిరీటం, హారంతో అమ్మవారు భక్తులకు శోభయామానంగా దర్శనమిచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల్ల మధ్య బోనాలు, ఒడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

## పౌనూర్ సర్పంచ్ పోరులో కొత్త మలుపు! "ఉంగరం" మోగిన చోట నమ్మకమే పెట్టుబడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి డిసెంబర్ 14:**

పౌనూర్: సాధారణంగా గ్రామ ఎన్నికలంటే వర్గ పోరాటాలు, పాత సమీకరణాలే కీలకం. కానీ పవనూరులో ఈసారి ఎన్నికల ముఖచిత్రం పూర్తిగా మారింది. గ్రామాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల పరిష్కారానికై ఆశగా ఎదురుచూస్తున్న ప్రజలు, తమ నమ్మకాన్ని పెట్టుబడిగా పెట్టి, అభ్యర్థి జాడి కళ్యాణి శ్రీకాంత్‌ను సర్పంచ్ బరిలోకి దించారు.

**ప్రజల పిలుపుతో పుట్టిన అభ్యర్థిత్వం**

జాడి కళ్యాణి శ్రీకాంత్ ఎన్నికల గుర్తు 'ఉంగరం', నెంబర్ 1. కేవలం గుర్తు మాత్రమే కాదు, ఈ అభ్యర్థిత్వం వెనుక ఉన్న బలమైన ప్రజల ఆకాంక్షే ఇప్పుడు ఇక్కడ హాట్ టాపిక్. గత పాలకవర్గాలు కేవలం హామీలకే పరిమితమై, అభివృద్ధిని గాలికొదిలేయడంతో, ఈసారి పవనూరు ప్రజలు తమ నాయకుడిని తామే ఎంపిక చేసుకునే సాహసం చేశారు. "మా గ్రామంలో రోడ్లు లేవు, కనీస నీటి వసతి లేదు. పాత పాలకులను మేము



చాలా చూశాం, ఇక చాలు. అందుకే, మాలో ఒకరైన శ్రీకాంత్ గారిని నిలబెట్టాం. ఆయన మాకు నిజాయితీ, చిత్తశుద్ధి అనే ఉంగరాన్ని చూపించారు. అందుకే, ఈ ఉంగరం (నెం. 1) గుర్తుకే మా ఓటు," అని చారిత్రక మార్పును కోరుకుంటున్న పలువురు మహిళా ఓటర్లు తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. ప్రచారంలో ఉప్పెన: "నమ్మకం నిలబెడతాను" ఉంగరం గుర్తుపై ఉన్న శ్రీకాంత్ ప్రచారం కేవలం ఓట్ల అభ్యర్థన మాత్రమే కాదు, అదొక గ్రామ సభలా సాగుతోంది. పాత పాలన వైఫల్యాలను, వారు గ్రామానికి చేయలేని పనులను ప్రస్తావిస్తూ, వాటిని తాను ఏ విధంగా చేసి చూపిస్తానో వివరంగా చెబుతున్నారు. "ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నేను ఎప్పటికీ వమ్ము చేయను. ఇది నాకోసం చేసే ప్రచారం కాదు, మన పవనూరు భవిష్యత్తు కోసం చేసే పోరాటం. గత పాలకులు ఏమి చేయలేదో, అది చేసి చూపించే బాధ్యత నాది," అని శ్రీకాంత్ ఉద్వేగంగా ప్రసంగించారు. పవనూరు ఎన్నికల్లో ఈసారి డబ్బు, మద్యం కంటే... ప్రజల నమ్మకమే అత్యంత బలమైన ఓటు బ్యాంకుగా మారిందనే విశ్లేషణ రాజకీయ పండితుల నుంచి వినిపిస్తోంది. మార్పు గాలి బలంగా వీస్తున్న ఈ తరుణంలో, ఉంగరం గుర్తు (నెం. 1) పవనూరులో సరికొత్త చరిత్రకు నాంది పలుకుతుందో లేదో తెలియాలంటే ఎన్నికల ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.

## తెలంగాణ ప్రజలను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**-టిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి**

**-రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**దేవరుప్పుల, డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక):**

తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని కోలుకొండ, దేవరుప్పుల, కడవెండి, అప్పిరెడ్డిపల్లె, నీర్మాల, రామరాజు పల్లి, సింగరాజు పల్లి తదితర గ్రామాలలో ఆయన పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఆయనకు కార్యకర్తలు మహిళలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల్లో వేరువేరుగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చి వాటిని అమలు చేయకుండా విస్మరించాడన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో పల్లెలను అన్ని రంగాలలో అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు ముగిసినప్పటికీ పల్లెల్లో కనీసం 100 మీటర్ల సిసి రోడ్డు కూడా వేయించలేక పోయిందని ఆయన విమర్శించారు. ప్రజా పాలన పేరుతో





ప్రజలను మోసం చేస్తూ సర్పంచుల ఎన్నికల నిర్వహించకుండా గ్రామాల్లో అభివృద్ధిపై నిర్లక్ష్యం చేశారన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన తమ బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి మాత్రమేనని అది మీ అందరికీ తెలుసని ఆయన అన్నారు. ఈ సర్పంచుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ పెద్దలతోపాటు, కాంగ్రెస్ మండల గ్రామాల నాయకులను నిలదీయాలన్నారు. అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ తో మాత్రమే జరుగుతుందన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దే నన్నారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పి పంపించాలన్నారు. అదేవిధంగా తమ బి.ఆర్.ఎస్ అభ్యర్థులందరినీ బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, మండల అధ్యక్షులు తీగల దయాకర్, మండల నాయకులు వంగ అర్జున్, కుతాటి నరసింహులు, కొత్త జలంధర్ రెడ్డి, ఇంటి సంజీవరెడ్డి, ఎడమ నర్సిరెడ్డి, బండ రవీందర్ రెడ్డి, కొత్త దయాకర్ రెడ్డి, ఇంటి మల్లారెడ్డి, బండి నరసింహులు, పృథ్వీ రెడ్డి, రమేష్ రెడ్డి, అన్నారపు యాదగిరి, రచ్చ ఎల్లప్ప, మేకపోతుల నరసింహులు, గడ్డం రాజు, సుడిగెల హనుమంతు, తాటి పెల్లి మహేష్, జోగు సోమ నరసయ్య, ఆలకుంట్ల యాదగిరి, కారు పోతుల బిక్షపతి, ఏల సుందర్, కత్తుల సోమిరెడ్డి, రఫెల్ రెడ్డి, ఉసిరి పెల్లి కొండాజి, కోతి ప్రవీణ్, కాశీం, యాకస్వామి, ఇంద్ర స్వామి, పాము మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ బి నగర్ లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన బర్త్ కేర్ హాస్పిటల్

**రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక.**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ బి నగర్ కాలనీ గ్రౌండ్ లో ఆదివారం నాడు బర్త్ కేర్ హాస్పటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పిల్లలకు వృద్ధులకు బాలింతలకు వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ షుగర్ జనరల్ చెకప్ నిర్వహించి రోగులకు మాత్రలను ఉచితంగా పంపిణీ చేశారు. చెవి ముక్కు గొంతు సమస్యల గల వారికి కూడా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో బర్త్ కేర్ హాస్పిటల్ ఎండి పి శశికాంత్ మాట్లాడుతూ బర్త్ కేర్ హాస్పిటల్ లో అనుభవం గల వైద్యులు వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. 24 గంటలు రోగులు తమ హాస్పిటల్ ను సందర్శించవచ్చని పేర్కొన్నారు. రాల్లగూడ రోడ్డు లో ఉన్న భర్తకేర్ హాస్పిటల్ లో చిన్న పిల్లలకు మొదలుకొని వృద్ధుల వరకు అన్ని రకముల రోగములకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ లోని వివిధ కాలనీలకు చెందిన రోగులు వచ్చి ఉచిత వైద్య మెగా శిబిరాన్ని సందర్శించి వైద్య చెకప్ లు చేయించుకొని మాత్రలను ఉచితంగా పొందారు.

## ప్రభుత్వ భూమిలో ఆకాశహార్మ్యాల దందా

**-గోపన్‌పల్లి సర్వే నంబర్ 124లో అక్రమ నిర్మాణాల జాతర..**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 14, (తెలంగాణ పత్రిక)**

శేరిలింగంపల్లి మండలం గోపన్‌పల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 124 ప్రభుత్వ భూమి అక్రమార్కుల కబంధహస్తాల్లో చిక్కుకుంది. ఈ భూమి ఇప్పటికీ నిషేధిత జాబితా(ప్రొహిబీటెడ్ జాబితా) లో ఉన్నప్పటికీ, అక్కడ ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తుండటం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ప్రభుత్వ భూముల పరిరక్షణలో కీలక బాధ్యత వహించాల్సిన రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఈ అక్రమాలు యథేచ్ఛగా జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, స్థానిక ఎంఆర్ఓ, ఆర్ఐల కనుసన్నల్లోనే ఈ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సర్వే నంబర్ 124 పరిధిలో



ఏడు నుంచి ఎనిమిది అంతస్తుల వరకు భారీ భవనాలు అనుమతులు లేకుండానే నిర్మించబడుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు కూడా పన్నులు చెల్లించినట్లు రికార్డులు సృష్టించి, కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అధికారులు, స్థానిక నాయకులు మాత్రం వాళ్లంతా బీద ప్రజలు. సొంత ఇల్లు లేని నిరుపేదలు, అంటూ అక్రమాలను సమర్థిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అయితే వాస్తవానికి కోట్ల రూపాయలు పెట్టి భారీ అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్న బడా బాబులు, పేదరికం ముసుగులో ప్రభుత్వ భూమిని కొల్లగొడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇంకా దారుణంగా, అక్రమ నిర్మాణాల వద్దకు వెళ్లవద్దంటూ రెవెన్యూ సిబ్బంది స్థానిక నాయకులను బెదిరిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇది అధికారుల పాత్రపై అనుమానాలను మరింత బలపరుస్తోంది. ప్రభుత్వ భూమి పరిరక్షణపై బాధ్యత వహించాల్సిన శాఖలే ఇలా మౌనం వహిస్తే, ప్రజా ఆస్తుల భవిష్యత్తు ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, సర్వే నంబర్ 124,లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**-4వ వార్డు అభ్యర్థి గుగ్గిళ్ల రజిత**




**ముస్తాబాద్ డిసెంబర్ 14(తెలంగాణ పత్రిక )**

నామాపూర్ గ్రామపంచాయతీ నాలుగో వార్డు అభ్యర్థిగా గుగ్గిళ్ళ రజిత పోటీ చేస్తున్నారు. 4వ వార్డు అభివృద్ధి నా లక్ష్యం అని అన్నారు.రోడ్ల సమస్యలు,వీధిలైట్ల సమస్యలు,రోడ్లపై మురికి,ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం, డ్రైనేజీ సమస్య లేకుండా చూడటం,వార్డును శుభ్రంగా ఉంచుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యలు తీరుస్తానని నాలుగో వార్డ్ అభ్యర్థిగా గ్యాస్ పొయ్యి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నానని తెలిపారు.

## గీత విద్యాలయ అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు




**చండూరు డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక**

నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలోని గీతా విద్యాలయం అధినేత పోలోజు నరసింహ చారి పుట్టినరోజు కార్యక్రమం గీతా విద్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల యొక్క సిబ్బంది మా పాఠశాల యొక్క కరస్పాండెంట్ ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని ఎంతోమంది పేద విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న చేనగానీ కిరణ్ కుమార్, శేఖర్, నగేష్, ఆంజనేయులు, కళ్యాణ్, స్వామీ తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ జిమ్ ను ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**కామారెడ్డి , డిసెంబర్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి పట్టణంలో గోల్డ్ జిమ్ ను ఆదివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రారంభించారు .కామారెడ్డి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గోల్డ్ జిమ్‌ను తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, క్రీడాకారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు, వ్యాయామం ఎంతో అవసరమని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌పై దృష్టి సారించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల్లో ఇటువంటి జిమ్‌లు ఏర్పాటు కావడం యువతకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.కామారెడ్డి పట్టణ యువతకు మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి రావడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తన పూర్తి సహకారం అందిస్తానని షబ్బీర్ అలీ తెలిపారు.

## అంబారిపేట పరిధిపేట శివారులలో చిరుత సంచారం

**కామారెడ్డి ,డిసెంబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల శివారులో గల అంబారిపేట పరిధిపేట పరిసర సరిహద్దులలో ఒక చిరుత సెంచరిస్తున్నట్లు తెలిసింది. అంబర్పేట గ్రామానికి చెందిన ఇద్దరు రైతుల హతమార్చినట్లు గ్రామస్తులు తెలిపారు దీనిపై ఫారెస్ట్ అధికారులు చిరుత అన్నవాళ్లను గుర్తించారు చిరుతను పట్టుకోవడానికి కెమెరాలు బిగించినట్లు తెలిపారు ఆయా గ్రామాల ప్రజలు చిరుత సంచరించడంతో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 14, తెలంగాణ పత్రిక

ఎల్లారెడ్డిపేట సర్పంచ్ బిజెపి అభ్యర్థి అంతేర్పుల తిరుపతి ప్రచారాన్ని భారీ ఎత్తున ఇవాళ నిర్వహించారు.. స్థానిక గాంధీ విగ్రహం నుండి ర్యాలీ మహిళలతో ఫుట్బాల్ గుర్తును ప్రదర్శిస్తూ తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు మొదటగా మహనీయుడు గాంధీ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పూలమాల వేసి నివాళులర్పించి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు చందుపట్ల లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నంది నరేష్, జిల్లా సీనియర్ నాయకులు రావుల గాల్ రెడ్డి, పారిపెల్లి సంజీవరెడ్డి తదితరులు హాజరయ్యారు.

## వినయ్ గురుస్వామి ఆధ్వర్యంలో దిగ్విజయంగా కొనసాగుతున్న మహా పాదయాత్ర



తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 14.

బాన్సువాడ పట్టణానికి చెందిన వినయ్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రతి ఏటా తెలంగాణ రాష్ట్రం నుంచి 300 నుంచి 400 మంది అయ్యప్ప స్వాములు మాలధారణ ధరించి పాదయాత్రగా 1600 కిలోమీటర్ల దూరంలో కేరళ రాష్ట్రంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో దట్టమైన కొండపై వెలసిన ఆ శబరి గిరి వాసు నిదర్శించు కోవడానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్తారు. వినయ్ గురుస్వామి ఇప్పటివరకు 35 సార్లు అయ్యప్ప మాలధారణ వేసి 15 సార్లు మహా పాదయాత్రగా వెళ్లి ఆ మణి కంఠుని దర్శించుకున్నారు. ఆయనతోపాటు తెలంగాణ రాష్ట్రం నుంచి 400 మంది అయ్యప్ప మాలధారణ వేసిన భక్తులు వెళ్లే బృందానికి కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణానికి చెందిన వినయ్ గురుస్వామి నాయకత్వం వహిస్తారు. స్వర్ణ భూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర కొనసాగుతుంది. నవంబర్ 3న విని గురుస్వామి ఆధ్వర్యంలో బయలుదేరిన ఈ మహా పాదయాత్ర ఆదివారం శబరిమలకు చేరుకుంది.

## వీక్లీ మార్కెట్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం.

తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 14.



బాన్సువాడ పట్టణంలోని వారాంతపు సంతలో గల వాటర్ ట్యాంక్ వద్ద చిన్న నీటి మడుగులో గుర్తు తెలియని వ్యక్తి బోర్లా పడి చనిపోయి ఉన్నాడు. 30 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి ఉండి, చూడడానికి 5.6 ఫీట్ల ఎత్తు, చామన్ చాయ రంగులో ఉండి, కోల ముఖం కలదు. మృతుని చాతి పై ఎడమవైపు బేబీ అని పచ్చబొట్టు కలదు. మృతుని శరీరంపై ఆకుపచ్చ రంగు టీ షర్ట్ , కాఫీ కలర్ ప్యాంటు ధరించగలరు. మృతుని వివరాలు తెలిసినవారు బాన్సువాడ పోలీస్ స్టేషన్ సంప్రదించ గలరనీ బాన్సువాడ పోలీస్ స్టేషన్ హౌస్ అధికారి తెలిపారు.

## నూతనసర్పంచ్ వార్డు మెంబర్లకు సన్మానం

–టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి ,డిసెంబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ, బిబి పెట్,రాజంపేట, లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు, ఉప సర్పంచ్లకు, వార్డ్ మెంబర్లకు, టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా సన్మానం చేయడం జరిగింది, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, నిరంతరం కాంగ్రెస్ కార్యకర్తలు, పనిచేసినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,దోమకొండ సర్పంచ్, ఐరని నరసయ్య, బిబిపేట్ సర్పంచ్, ఏదుల్ల స్వాదిక – సాయినాథ్,రాజంపేట ఉప సర్పంచ్ ఇమ్రాన్ అలీ మరియు వార్డ్ మెంబర్లు,తాజా మాజీ కౌన్సిలర్లు,పంబరి శ్రీనివాస్, నిమ్మ విజయకుమార్ రెడ్డి, జూలూరి సుధాకర్,మామిళ్ళ రమేష్,పిడుగు సాయిబాబా, సలీం,గడ్డమీది మహేష్, నర్సుల మహేష్, మున్ను, శశి, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

–పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

దేవరుప్పుల, డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక):



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి కోరారు. ఆదివారం దేవ రుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం, ధర్మ గడ్డ తండా, ధరావత్ తండా, దేవ రుప్పుల తదితర గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు కార్యకర్తలు, ప్రజలు, మహిళలు, డప్పు చప్పులతో మహిళల కోలాటం ఆట పాటలతో ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాలలో జరిగిన వేరువేరు సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. అదేవిధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను కూడా అమలుపరుస్తున్నదన్నారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే పల్లెల్లో అభివృద్ధి సాధ్యం కాదని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి సునాయాసం అవుతుందన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పిన విధంగా ఈ జిపి ఎన్నికల్లో కూడా బుద్ధి చెప్పాలన్నారు. గ్రామాల్లో సర్పంచులు లేకపోవడం వల్ల అభివృద్ధి కొంత కొంటుబడిన మాట వాస్తవమేనని, ప్రస్తుతం జరుగుతున్న సర్పంచుల ఎన్నికలు పూర్తికాగానే అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు పాలనలో ఉంటుందని ప్రజలు ఇది గమనించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులను, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల శ్రీరామ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడ బోయిన గణేష్, మండల నాయకులు, సురంజన్ రెడ్డి, ఉమ్మెత్తల రాంరెడ్డి, ఓడ పెల్లి రవీందర్, దుద్దుల పరుశరాములు, దుద్దుల సత్తయ్య, మహమ్మద్ గులాబ్ రసూల్, మహమ్మద్ జాకీర్ హుస్సేన్, షబ్బీర్ అలీ, పులి పంపుల భాస్కర్, చింత చంద్రయ్య, గ్రామ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, సర్పంచుల అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న ధర్మ గడ్డ తండా అభ్యర్థి భూక్య అరుణ

దేవరుప్పుల, డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక):



మండలంలోని ధర్మ గడ్డ తండాకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూక్య అరుణ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆ గ్రామ జిపి పరిధిలోని తండాలలో అరుణకు ప్రజల పూర్తి మద్దతు లభిస్తుండగా ఆమె ప్రచారంలో ముందంజలో ఉంది. ఆదివారం ధర్మ గడ్డ తండా తోపాటు దొడ్లబండ తండాలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కార్యకర్తలతో కలిసి ప్రతి గడపగడప తిరుగుతూ ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. మహిళలకు అభ్యర్థి అరుణ నుదుట తిలకం దిద్ది ఓట్లు నాకు వేసి బ్రహ్మాండమైన మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా గ్రామ ప్రజలు నన్ను ఆదరించి ఓట్లు వేస్తారని నమ్మకం నాకు ఉందన్నారు. పెద్ద ఎత్తున మహిళలు పురుషులు నాతో ఇంటింటా ప్రచారానికి కలిసి వస్తున్నారన్నారు. ప్రజలు నన్ను ఆదరించి నాకు ఓట్లు వేసి గెలిపిస్తారని విశ్వాసం ఉందన్నారు. నాపై నమ్మకం ఉంచి వారు నాకు ఓట్లు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతానని ఆమె వెల్లడించారు.

## దోమకొండ సర్పంచు ను సన్మానించిన పిసిసి కార్యదర్శి

కామారెడ్డి ,డిసెంబర్ 14, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కామారెడ్డి నియోజకవర్గంలో గెలుపొందిన నూతన సర్పంచులను పిసిసి కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. దోమకొండ సర్పంచ్ ఐరన్ నరసయ్య బీబీపేట సర్పంచ్ రాజంపేట సర్పంచ్ ఆయా గ్రామాల సర్పంచులను వార్డ్ మెంబర్లను గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శాలువాలతో సన్మానించారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పల్లెలు అభివృద్ధి చెందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు వచ్చే నిధులతో గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన సూచించారు ఎందుకోసం రాముభివృద్ధికి సహకరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

# నీర్మాల కాంగ్రెస్ పార్టీకీ బిగ్ షాక్

–బీఆర్ఎస్ కండువా కప్పుకున్న కాంగ్రెస్ పార్టీ పలువురు సీనియర్ నేతలు

దేవరుప్పుల, డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ ముఖ్య నేతలు ఆ పార్టీని వేడి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ఆ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఈ నెల 17న సర్పంచుల ఎన్నికలు ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యులు ఈ నిర్ణయం తీసుకోవడం గ్రామంలో చర్చనీయాంశమైంది. గ్రామంలో ఆదివారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 30మంది సీనియర్ నాయకులు బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి నేతృత్వంలో పార్టీలో చేరగా దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో కాంగ్రెస్ ముఖ్యులు చింతల సోమిరెడ్డి, చింతల దయాకర్ రెడ్డి, కాడబోయిన చిన్నరాజు, వడ్లకొండకుమార్, శ్యామల యాదగిరి, ఎండి ముజీర్, కల్వల రవి, వడ్లకొండ ఆంజనేయులు, మేడ యాదగిరి, బత్తిని మల్లేష్ రాపాక సాగర్ తదితర ముఖ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పల్లా భార్గవి, మండల నాయకులు చింతల రవీందర్ రెడ్డి, కొత్త జలంధర్ రెడ్డి, ఏంటి సంజీవరెడ్డి, కొత్త దయాకర్ రెడ్డి, కూతాటి నరసింహులు, గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తాను మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సంగారెడ్డి డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి....




సంగారెడ్డి లోని సిఎస్ఐ చర్చి జాతర సందర్భంగా, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి క్రైస్తవులకు ఎప్పుడు ఏ అవసరం ఉన్నా వారి సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రైస్తవులతో తనకు అనుబంధం ఉందని పేర్కొన్న ఆయన అవసరమైన సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా చర్చి కమిటీ సభ్యులు జగ్గారెడ్డిని ఘనంగా సన్మానించారు. హిందువులైన క్రైస్తవులైన ముస్లింలైనా నేను ఒకటే రకంగా చూస్తానని కులవ్యక్ష మత వివక్ష నా దగ్గర ఉండదని ఆయన కంటాస్పదంగా తెలియజేశారు. పార్టీలలో కులమత బేధాలు ఉండడం పొరపాటని ఎవరికి నచ్చిన మతం ఎవరికి నచ్చిన కులం వారిదని అలాంటప్పుడు రిజర్వేషన్లు నల్ప రెండు శాతం బీసీలకు చేయడం కాంగ్రెస్కు ఉన్నటువంటి భీమాని ఆయన తెలియజేశారు. ఏది ఏమైనా క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేయవలసిన బాధ్యత నాపై ఉందని ఏ సందర్భం వచ్చినా ఎప్పుడు అవసరం ఉన్నా క్రైస్తవులకు ఎప్పుడు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి సంవత్సరం జాతరలో మరియు క్రిస్మస్ సందర్భంగా చేస్తున్నటువంటి సేవలకు నా అంతు కృషి వల్ల మీ అందరికీ సంతోషకరమైన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియడం జరుగుతుందని ఆయన తెలిపారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశార. ఈ సందర్భంగా చర్చి కమిటీ సభ్యులు జగ్గారెడ్డిని ఘనంగా సన్మానించారు.

## నీర్మాల లో ఓటు వేయాలని మహిళలను అభ్యర్థిస్తున్న మాజీమంత్రి

దేవరుప్పుల, డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక):





మండలంలోని నిర్మాల గ్రామంలో ఆదివారం ఎన్నికల పర్యటనలో భాగంగా రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటింటా ప్రచారంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా దయాకర్ రావుకు మహిళలు మంగళహారతి ఇచ్చి నుదుటిన కుంకుమతో వీర తిలకం దిద్దారు. మహిళలు శాలువాతో ఆయనను సత్కరించారు. మా ఓట్లను బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి తప్పక వేస్తామని మాజీ మంత్రికి హామీ ఇచ్చారు.

# ప్రశాంతంగా ముగిసిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు

జోగులాంబ గద్వాల ప్రతినిధి (తెలంగాణ పత్రిక)14/12

రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించాలనే లక్ష్యంతో జోగుళాంబ గద్వాల్ జిల్లాలో ఏర్పాటు చేసిన పటిష్ట భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, ఐఏఎస్., మరియు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్., ఉమ్మడిగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మకంగా గుర్తించిన పెద్దపల్లి, అమరావాయి, మల్దకల్, బింగిదొడ్డి, బుడమొరుసు, రాజోలి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది మరియు భద్రతా సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి ఓటరు నిర్భయంగా, ప్రశాంత వాతావరణంలో తన ఓటు హక్కును వినియోగించుకునేలా అనుకూల పరిస్థితులు





కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, వికలాంగ ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పటిష్ట పోలీస్ బందోబస్తు, ప్రవేశ%–%నిష్క్రమణ మార్గాల నిర్వహణ, బ్యారికేడింగ్, సీసీటీవీ పర్యవేక్షణ, క్యూలైన్ల క్రమబద్ధీకరణ వంటి భద్రతా చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించినట్లు తెలిపారు. పోలింగ్ సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీల వెంబడి అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు (%రాజూదీణ%), అదనపు ఎస్పీ. కె శంకర్, గద్వాల్ డీఎస్పీ మొగిలయ్య, స్థానిక ఎమ్మార్వోలు, ఆర్వోలు, ఎంపీడీవోలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు టంగుటూరి శ్రీను, రవిబాబు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరిగిన రెండవ విడత పోలింగ్ రాజోలి గ్రామంలో కౌంటింగ్ కేంద్రంలో పాల్గొన్న ,బి.యం.సంతోష్

జోగులాంబ గద్వాల ప్రతినిధి (తెలంగాణ పత్రిక).14/12

ఆదివారం రాజోలి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్‌లో పారదర్శకత, ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని అన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ పత్రాలను లెక్కించి, తరువాత వార్డ్ మెంబర్ బ్యాలెట్ పేపర్లను వేరుచేసి క్రమపద్ధతిలో ఓట్లను లెక్కించాలని అధికారులను ఆదేశించారు.అన్ని వార్డుల లెక్కింపులు పూర్తయ్యాక



సర్పంచ్ బ్యాలెట్ పత్రాలను కలిపి అభ్యర్థుల వారీగా లెక్కించాలని స్పష్టంగా సూచించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ వ్యవస్థ, సిబ్బంది సమన్వయం సమర్థవంతంగా సాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫలితాలు వెలువడిన తరువాత ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ శాంతియుత వాతావరణంలో సాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పి శంకర్, అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించు కున్న 2,60,820 మంది ఓటర్లు

-మొత్తం పోలింగ్ శాతం 87. 06 %

సంగారెడ్డి, డిసెంబర్ 14(తెలంగాణ పత్రిక) ప్రతినిధి

జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో మొత్తం 87.06 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రెండవ విడతగా ఆందోల్, చౌటకూర్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్పల్లి, జహీరాబాద్ మండలాలలో ఆదివారం పోలింగ్ జరిగింది. ఈ 10 మండలాల్లో కలిపి మొత్తం 2,99,578 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 2,60,820 మంది తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. దీంతో మొత్తం 87.06 శాతం పోలింగ్ నమోదైంది.

**మండలం వారీగా పోలింగ్ వివరాలు**

**అందోల్ మండలం**
మొత్తం ఓటర్లు: 31,248
ఓటేసిన వారు: 27,491
పోలింగ్ శాతం: 87.98%

**చౌటకూర్ మండలం**
మొత్తం ఓటర్లు: 17,534
ఓటేసిన వారు: 15,337
పోలింగ్ శాతం: 87.47%

**ఝరాసంగం మండలం**
మొత్తం ఓటర్లు: 35,848
ఓటేసిన వారు: 31,756
పోలింగ్ శాతం: 88.59%

**కోహీర్ మండలం**
మొత్తం ఓటర్లు: 37,613
ఓటేసిన వారు: 31,905
పోలింగ్ శాతం: 84.82%

**మొగుడంపల్లి మండలం**
మొత్తం ఓటర్లు: 27,859
ఓటేసిన వారు: 23,819
పోలింగ్ శాతం: 85.50%

**మునిపల్లి మండలం**
మొత్తం ఓటర్లు: 34,000 ఓటు వేసిన వారు: 30,323
పోలింగ్ శాతం: 89.19%

**పుల్కల్ మండలం**
మొత్తం ఓటర్లు: 21,568
ఓటేసిన వారు: 18,830
పోలింగ్ శాతం: 87.31%

**రాయికోడ్ మండలం**
మొత్తం ఓటర్లు: 32,459
ఓటేసిన వారు: 28,693
పోలింగ్ శాతం: 88.40%

**వట్పల్లి మండలం**
మొత్తం ఓటర్లు: 24,704
ఓటేసిన వారు: 21,717
పోలింగ్ శాతం: 87.91%

**జహీరాబాద్ మండలం**
మొత్తం ఓటర్లు: 36,745
ఓటేసిన వారు: 30,949
పోలింగ్ శాతం: 84.23%

# సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి సహకారంతో

-రాయుడుపాలెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఖమ్మంపాటి విజయ కుమారి

-ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించ ప్రార్థన

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 14 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

సత్తుపల్లి నియోజకవర్గ వేంసూరు మండలం: సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాయుడుపాలెం గ్రామపంచాయతీ మూడవ దశ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి ఖమ్మంపాటి విజయ కుమారి ఉంగరం గుర్తుపై పోటీ చేస్తున్నారు గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి గ్రామ పంచాయతీకి నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని





సర్పంచ్ అభ్యర్థి విజయ కుమారి గ్రామ ప్రజలు నన్ను గెలిపిస్తే అన్ని విధాలుగా గ్రామ పంచాయతీ అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా నిధులు తెచ్చి అభివృద్ధి చేయడానికి వీలవుతుందని రాయలపాలెం గ్రామపంచాయతీ ప్రజలకు సర్పంచ్ అభ్యర్థి విజ్ఞప్తి చేశారు.

# ఎలక్షన్ రెండో విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ఫలితాలు

నర్సంపేట/దుగ్గొండి డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక

గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల్లో భాగంగా దుగ్గొండి మండలంలో మొత్తం 34 గ్రామపంచాయతీలకు ఒకటి ఏకగ్రీవం 33 గ్రామపంచాయతీలకు పోలింగ్ నిర్వహించగా 22 కాంగ్రెస్ కైవాసం, 11 బి ఆర్ ఎస్ కైవసం చేసుకోగా ఒకటి సిపిఐ ఎమ్మెల్ కైవాసం చేసుకుంది.తిమ్మంపేట సిపిఐ ఎంఎల్ సర్పంచ్ అభ్యర్థి గా మోడెం శ్రీలత 550 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం,నాచినపల్లి సర్పంచ్ అభ్యర్థి గా పెండ్యాల రాజు 338 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం,చలపర్తి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా కోటగిరి భాస్కర్ 260 ఓట్ల తో విజయం, రేకంపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా కొలుగూరి సుజాత 185 ఓట్ల తో విజయం, మల్లంపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బూర రాధిక హిమాచందర్ గౌడ్ 275 ఓట్ల తో విజయం,వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పొగాకు శోభ రాణి వెంకటేశ్వర్లు ఘనవిజయం, శివాజీ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుకినే నాగరాజు 92 ఓట్లతో విజయం... బికాజిపల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండారి రమేష్ 87 ఓట్లతో విజయం. స్వామి రావు పల్లె బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా తప్పేట్ల చిరంజీవి 22 ఓట్ల విజయం, గిర్ని బావి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పెండ్లి వెంకటేశ్వర్లు 7 ఓట్లతో విజయం ,బంధం పల్లి బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పల్లం శ్రావణ్ కుమార్ 90 ఓట్లతో విజయం, ముద్దునూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పశువుల సునంద



సదానందం 220 ఓట్ల తో విజయం ,గోపాలపురం బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా కట్కూరి కోమల వీరారెడ్డి 57 ఓట్ల తో విజయం, దుగ్గొండి బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా కామ్ శెట్టి ప్రశాంత్ 211 ఓట్ల మెజార్టీతో విజయం, తొగర్రాయి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాస రమ చేరాలు 251ఓట్ల మెజార్టీతో విజయం మహ్మదాపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గోగుల శ్రీనివాస్ రెడ్డి విజయం, రేపల్లె టిఆర్ఎస్ అభ్యర్థిగా విజయం, పోనకల్ టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బొమ్మగాని వెంకటేశ్వర్లు ఘనవిజయం,



## మెట్టుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా విజయం సాధించిన మంద సుధాకర్.

-ఆదరించి, గెలిపించిన గ్రామ ప్రజల కు కృతజ్ఞతలు తెలియ చేసిన సర్పంచ్..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక (డిసెంబర్, 14)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం మెట్టుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొంది న మంద సుధాకర్ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, గతం లో ఎంపిటిసి గా గ్రామ ప్రజలు గెలిపించారాని అదే నమ్మకముతో ఇప్పుడు సర్పంచ్ గా గెలిపించారాని మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెట్టు పల్లి గ్రామాన్ని ఎం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణ రావు సహకారం తొ గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తానని, గ్రామ ప్రజలకు ఏ సమస్య ఉన్న నా సమస్య లాగా భావించి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ మంద సుధాకర్ గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ చేశారు.

## అమ్దాపూర్ నూతన సర్పంచ్ పోరెడ్డి గంగాధర్ నీ సన్మానించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.



తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 14.

బోధన్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఆదివారం రోజు టిటిడి కళ్యాణమండపం లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సాలదారులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన్ మండలం పరిధిలోని అమ్దాపూర్ గ్రామ ఎన్నికలో గెలుపు పొందిన వార్డు సభ్యులు మరియు సర్పంచ్ పోరెడ్డి గంగాధర్ , స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి పూలమాలవేసి మర్యాద పూర్వకంగా కలిసినారు. అనంతరం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గ్రామ పంచాయతీకి ఎన్నికైన వార్డ్ సభ్యులను మరియు సర్పంచ్ పోరెడ్డి గంగాధర్ నీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయం లక్ష్యమని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ ద్వారా కేటాయించే నిధులను సమగ్ర గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

## వట్టిపల్లి మండలం కీరూర్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి సాయి కార్తీక్ గౌడ్ విజయం

సంగారెడ్డి డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం కీరూర్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి బలపరిచినటువంటి పెద్ద పట్ల కార్తీక్ సాయి కార్తీక్ గౌడ్ 385 ఓట్ల మెజారిటీతో గెలవడం జరిగినది. ఇలాంటి అప్పుడు కార్తీక్ సాయి గౌడ్ మాట్లాడుతూ నా యొక్క గెలుపు ఊరందరి బాధ్యతని తెలిపారు. అందరు కలిసి ఓటేస్తేనే నేను గెలవడం జరిగినది కాబట్టి ఊరికి సాయం చేయడం నా యొక్క ముఖ్యమని తెలిపారు. ఒక బాధ్యత అంటూ నాకు వచ్చినందుకు గర్వంగా ఉందని ఆయన తెలిపారు. ఊరందరు సంబరాలు చేసుకున్న నేను మాత్రం ఊరు కోసం పాటుపడి చెప్పినటువంటి మేనిఫెస్టో ప్రకారం పనులను ప్రారంభం చేస్తానని అందరం ముందు ప్రకటించడం జరిగినది. కాబట్టి ఊరును అభివృద్ధి చేయడమే నా యొక్క లక్ష్యమని ఆయన తెలపడం జరిగినది.

# లిటిల్ స్కాలర్స్ హై స్కూల్ కు స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్

కామారెడ్డి, డిసెంబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




హైటెక్ సిటీ హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన ఈటి టెక్ ఎక్స్ కార్యక్రమంలో తెలంగాణలోని కామారెడ్డి కి చెందిన లిటిల్ స్కాలర్స్ హై స్కూల్‌కు ఈటి టెక్ ఎక్స్ – ట్రైల్‌బ్లేజర్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ 2025–26" అవార్డు లభించిందనీ పాఠశాల చైర్మన్ పున్న రాజేష్ తెలిపారు. ఇన్నోవేటివ్ టీచింగ్ పద్ధతులు, లైఫ్ స్కిల్స్ విద్య, అకాడమిక్ ఎక్సలెన్స్‌లో ప్రతిభ కనబర్చినందుకు, ఈ పాఠశాలను తెలంగాణ రాష్ట్రంలోని టాప్ 20 స్టేట్ బోర్డ్ పాఠశాలలలో ఒకటిగా ఎంపిక చేశారన్నారు. ఈ అవార్డును పాఠశాల తరఫున చైర్మన్ తో పాటు పాఠశాల డైరెక్టర్ పున్న పావని స్వీకరించారు.

## సెకండ్ ఫేజ్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా



డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక

తెలంగాణలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థుల హవా కొనసాగుతోంది. తొలి విడతలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్న అధికార పార్టీ రెండో విడతలోనూ అదే జోరును కొనసాగిస్తుంది. 193 మండలాల్లోని 3,911 గ్రామ పంచాయతీ సర్పంచులు, 29,917 వార్డు సభ్యుల పదవులకు ఆదివారం జరిగిన పోలింగ్ మధ్యాహ్నం ఒంటిగంటకు పోలింగ్ ముగిసింది. 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. సాయంత్రం 7 గంటలకు వెలువడిన ఫలితాలను బట్టి చూస్తే.. కాంగ్రెస్‌కు 1542, బిఆర్ఎస్‌కు 730. బిజెపి 182, ఇతరులకు 410 స్థానాలు దక్కాయి.

## ముగిసిన రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్



డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక

తెలంగాణలో రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ముగిసింది. కొన్ని గ్రామాలలో సమయంలో లైన్‌లో నిలబడిన ఓటర్లకు ఓటు వేయవచ్చును. రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుంది. మొదటి విడత ఎన్నికల పోలింగ్ తో పోలిస్తే రెండు విడత ఎన్నికలతో పోలింగా భారీగా నమోదైంది. తెలంగాణ వ్యాప్తంగా యువత, పెద్దలు, వృద్ధులు ఓటు వేసేందుకు ఉత్సాహం చూపించారు. రెండో విడత పంచాయతీ ఎన్నికలలో భారీగా ఓటింగ్ శాతం నమోదైనట్టు తెలుస్తోంది. అక్కడక్కడ స్వల్ప ఘర్షణలు చోటుచేసుకున్నాయి. నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజిపేట మండలం అవంచలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అవంచ గ్రామంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సర్పంచ్ అభ్యర్థులు సౌమ్య, చంద్రకళ వర్గీయుల మధ్య గొడవలు జరిగాయి.

## అమెరికా బ్రౌన్ యూనివర్సిటీ కాంపస్‌లో కాల్పులు

డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక



బ్రౌన్ విశ్వవిద్యాలయంలోని ఐవి లీగ్ క్యాంపస్ లో శనివారం నాడు ఒక అగంతకుడు జరిపిన కాల్పులలో ఇద్దరు మరణించగా, 9 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. ఫైనల్ పరీక్షల కోసం విద్యార్థులు హడావుడి పడుతున్న సమయంలో నల్లదుస్తులు ధరించిన షూటర్ ఈ దారుణానికి పాల్పడ్డాడు.పోలీసులు అనుమానితుడి కోసం వెతుకుతున్నారు. కాల్పుల సంఘటనపై యూనివర్సిటీ ప్రెసిడెంట్ క్రిస్టినా పాక్సన్ మాట్లాడు తూ కాల్పులలో పది మంది విద్యార్థులు తుపాకీ తూటాలవల్ల గాయ పడినట్లు తనకు చెప్పారని, వారిలో ఇద్దరు మరణించారని పేర్కొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్14:(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రం పాపన్నపేటలోని అయ్యప్ప స్వామి క్షేత్ర సన్నిధానం కు చెందిన అయ్యప్ప స్వాములు ఆదివారం ఇరుముడి ధరించి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరారు.41 రోజుల పాటు కఠోరమైన దీక్షలు నియమ నిబంధనలతో పాటించారు. కృష్ణ గురు స్వామి అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టారు.18 మెట్ల పూజ అనంతరం ఇరుముడి నెత్తిన ధరించి శబరిమలకు బయలుదేరి వెళ్లారు. స్వాముల బంధువులు, మిత్రులు ఇట్టి కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై అయ్యప్ప స్వాముల ఆశీర్వాదాన్ని పొందారు.

# ఎలక్షన్ రెండో విడత సర్పంచ్ అభ్యర్థుల ఫలితాలు

నల్లబెల్లి డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక

కాంగ్రెస్ = 12, బీఆర్ఎస్ = 16, బీజేపీ = 01, మొత్తం గ్రామాలు = 29, నల్లబెల్లి(మం) నాగరాజుపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి ఎరుకల లలిత విజయం. నల్లబెల్లి(మం) దస్తగిరిపల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి పులి రమేష్ విజయం. నల్లబెల్లి(మం) శనిగరం గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి ఊటుకూరి అశోక్ విజయం. నల్లబెల్లి(మం) అర్వయ్యపల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు రాంలాల్ విజయం. నల్లబెల్లి(మం) లెంకాలపల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి విజయం. నల్లబెల్లి(మం) మేడపల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెం సాంబయ్య విజయం. నల్లబెల్లి(మం) రాంపురం గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి పూరం భాస్కర్ విజయం. నల్లబెల్లి(మం) గొల్లపల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి బాదావత్ మంజుల రాంలాల్ విజయం. నల్లబెల్లి(మం) ఆసరవెల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి రాజుకమార్ విజయం. నల్లబెల్లి(మం) రాంతీర్థం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి పొదిల్ల వసంత విజయం. నల్లబెల్లి(మం) మూడుచక్కలపల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి సపావత్ కవిత విజయం. నల్లబెల్లి(మం) కొండాపురం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి అబ్బరబోయిన లలిత విజయం. నల్లబెల్లి(మం) రేలకుంట గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి వాంకుడోతు హేమలత శ్రీధర్ విజయం. నల్లబెల్లి మేజర్ గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి నాగెల్లి జ్యోతి విజయం. నల్లబెల్లి(మం) బజ్జితండ గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి రవి విజయం. నల్లబెల్లి(మం) ధర్మరావుపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి పోషాలు విజయం. నల్లబెల్లి(మం) బుచ్చిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి భద్రమ్మ విజయం. నల్లబెల్లి(మం) రుద్రగూడెం గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి మంద సుజాత రాజిరెడ్డి విజయం. నల్లబెల్లి(మం) రంగాపురం గ్రామ సర్పంచ్ గా బీజేపీ అభ్యర్థి ఓరుగంటి మాధురి విజయం. నల్లబెల్లి(మం) గోవిందాపురం గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి రజిత విజయం. నల్లబెల్లి(మం) గుండ్లపహాడ్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి అనిత విజయం. నల్లబెల్లి(మం) కన్నారావుపేట గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి మూర్తి విజయం. నల్లబెల్లి(మం) కొండాయిల్ పల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి స్వప్న విజయం. నల్లబెల్లి(మం) మామిండ్ల వీరయ్యపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి సరోజన విజయం. నల్లబెల్లి(మం) ముచ్చింపుల తండ గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి రవిందర్ విజయం. నల్లబెల్లి(మం) నందిగామ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి భాస్కర్ విజయం. నల్లబెల్లి(మం) అర్శనపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి సిద్ధ సంతోష్ విజయం. నల్లబెల్లి(మం) ముచ్చింపుల గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి ఇస్తారి శేఖర్ విజయం. నల్లబెల్లి(మం) నారక్కపేట గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి దండెం సంపత్ విజయం.

# దేవరుప్పులలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి పెద్ది కృష్ణమూర్తి

–ప్రధాన పార్టీల అభ్యర్థులకు దీటుగా ఎన్నికల ప్రచారం

–భారీగా తరలిన జనం

దేవరుప్పుల, డిసెంబర్ 14 (తెలంగాణ పత్రిక):

దేవ రుప్పుల మండల కేంద్రంలో సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆదివారం



గ్రామంలో ప్రధాన పార్టీలకు దీటుగా ఆయన భారీ ర్యాలీతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ ఓటర్లను ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సమీపంలో వందల మందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతోపాటు వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచే విధంగా కృషి చేస్తానన్నారు.

## అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించిన తోకల వెంకన్న

చండూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 14



చండూర్ మున్సిపాలిటీ అయ్యప్ప దేవస్థానం లో చండూర్ మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ -మండల మాజీ MPP తోకల వెంకన్న కూతురు తోకల తేజస్విని జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి పడి పూజా అభిషేకం,అయ్యప్ప మాల దారణ ధరించిన స్వాములకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కట్ట అంజన్న, బొమ్మరబోయిన వెంకటేశం, గండూరి నగేష్, కేశినేని శ్రీధర్, రామస్వామి వెంకన్న, అయ్యప్పస్వామి మాలధారణ స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్షం వల్లే ఫుడ్ పాయిజనింగ్: జాన్ వెస్లీ

డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక

ప్రభుత్వ నర్లక్షం వల్లే గురుకుల హాస్టళ్లలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరుగుతున్నాయని సిపిఎం విమర్శించింది. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల బాలికల హాస్టల్ లో నవంబర్ 12న కలుషిత పెరుగు, కుళ్ళిన కూరగాయల ఆహారం తిని 26 మంది విద్యార్థినిలు తీవ్ర అస్వస్థతతకు గురై కింగ్‌కోఠి, నీలోఫర్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. ఈ ఘటన బయటకు రాకుండా ప్రిన్సిపాల్ ప్రయత్నిం చడం ప్రభుత్వ నిర్లక్ష వైఖరిని తెలియజేస్తోందన్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టేందుకు ఒక విచారణ కమిషన్ ఏర్పాటు చేసి, తగు చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని జాన్ వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జాన్‌వెస్లీ, సిపిఎం హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి అశోక్‌రెడ్డిలతో



కలిసి కింగ్‌కోఠిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిలను, వారి తల్లిదండ్రులను, డాక్టర్లను కలిసి విద్యార్థినిల ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో ఉప్మారవ్వ, పులిసిపోయిన పెరుగు, కుళ్ళిపోయిన కూరగాయలు, నాసిరకం పప్పులు, ముక్కిపోయిన బియ్యం పెట్టడం వల్లే ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పదేపదే జరుగుతున్నాయని ఆరోపించారు. జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, మాదాపూర్ ప్రైమరీ స్కూల్‌లో జరిగిన ఘటనల వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురై కోలుకోక ముందే, బాగ్‌లింగంపల్లి ఘటన జరగడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దంపడుతోందన్నారు. హాస్టళ్ళ నిర్వహణ లోపం, పర్యవేక్షణ కొరత, బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, పరిశుభ్రత లోపం, కలుషిత నీరు తదితర కారణాల వల్లనే ఈ ఘటనలు జరుగుతున్నాయన్నారు ఈ ఘటనపై గతంలో హ్యూమన్‌రైట్స్ కమిషన్ తీవ్రంగా స్పందించినప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు.ఆర్థిక భారం కూడా ఈ ఘటనకు ఒక ముఖ్య కారణమైందున ప్రభుత్వ హాస్టల్స్‌కు చెల్లించాల్సిన బిల్లులను పూర్తిగా చెల్లించాలని, ఘటనలకు కారణమవుతున్న అధికారుల పై, కాంట్రాక్టు సంస్థల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, పర్యవేక్షణ లోపాలను సరిదిద్ది, ఆహార భద్రత ప్రొటోకాల్స్‌ను పకడ్బందీగా అమలు చేయాలని, ఆహారం వండడానికి సర్టిఫైడ్, శిక్షణ పొందిన కుక్‌లను మాత్రమే నియమించాలని, వీటి కోసం తక్షణమే కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని జాన్ వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇది విజన్ కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్-2047

డిసెంబర్ 14 తెలంగాణ పత్రిక

బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై, చికిత్స పొందుతున్న విద్యార్థులను మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పరామర్శించారు. శనివారం పార్టీ ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్‌తో కలిసి కింగ్‌కోఠిలోని జిల్లా ఆసుపత్రిని సందర్శించి, చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. బాధితులకు అందిస్తున్న వైద్యం గురిం చి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్‌బాబును అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ ..రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై, రాహుల్ గాంధీ పర్యటనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతినిత్యం ఏదో ఒక గురుకుల పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషితాహారం తిని, విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మొన్న శామీర్‌పేట్ బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చిందని, దీంతో ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారని అన్నారు. నిన్న మాదాపూర్ చందు నాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు ఆసుపత్రిలో చేరారని, ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గం బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో కలుషితాహారం తిని 90 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారని అన్నారు. ఆసుపత్రిలో విద్యార్థులకు అల్ట్రాసౌండ్, సిటీ స్కాన్



చేయడం లేదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటోందని, కానీ ఇది విజన్ 2047 కాదు..విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారిందని, పిల్లల పాలిట రేవంత్‌రెడ్డి పాయిజన్‌గా మారారని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్ర్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారని, కెసిఆర్ హయాంలో సన్నబియ్యంతో నాణ్యమైన ఆహారం అందేదని, ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారని, అన్నం ఉడకడం లేదని, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. టివి యాడ్స్, పేపర్ యాడ్స్ కోసం మాత్రమే తెలంగాణ రైజింగ్... వాస్తవంలో గురుకుల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు హాస్పిటల్స్‌లో ఫాలింగ్ అని పేర్కొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143